## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:331 | శనివారం జూలై 04, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

## యాత్రలో పాల్గొనడం గొప్ప అనుభూతిగా వెల్లడి



### యాత్రలో జాగ్రత్తలు పాటించాలంటూ ఎక్స్ వేదికగా పిలుపు

అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ వేదికగా పంచుకుంటూ మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు.'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం మంచు లింగంని నేరుగా దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు. ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది యాత్ర సందర్భంగా భక్తులందరూ తమ జీవితంలో ఐదు ముఖ్యమైన సంకల్పాలను స్వీకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా, పరిశుభ్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. వాతావరణ మార్పులు, వర్షాల నేపథ్యంలో జారే మార్గాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పరిపాలనా యంత్రాంగం ఇచ్చే ఆదేశాలను, ట్రాఫిక్ నిబంధనలను, భద్రతా సూచనలను పూర్తిగా అంకితభావంతో పాటించాలని సూచించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, యాత్రికులు తమ ప్రయాణ ఖర్చులలో కనీసం 10 శాతం మొత్తాన్ని జమ్మూ కశ్మీర్‌లోని స్థానిక ఉత్పత్తులను కొనుగోలుకు కేటాయించాలి. ఇది అక్కడి కుటుంబాలకు, యువతకు ఉపాధినిస్తుందన్నారు. రక్షాబంధన్ పండుగతో ముగిసే ఈ యాత్ర ముగింపు సందర్భంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అమ్మ పేరిట ఒక మొక్క ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలన్నారు. దేశమే ప్రథమమనే భావనతో, మన బాధ్యతలను ఏడాది పొడవునా నిజాయితీగా నిర్వర్తిస్తూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలి. చివరగా, భక్తులందరి ప్రయాణం సుఖమయంగా, సురక్షితంగా, ఆధ్యాత్మికంగా సాగాలని ప్రధాని ఆకాంక్షించారు.

## ఏపీ, తెలంగాణలో

### 3 రోజుల పాటు భారీ వర్షాలు



- ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు.
- అల్పపీడన ప్రభావంతో వర్షాలు, ఈదురు గాలులు.
- ఉత్తర తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన.
- ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం.
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక.

ఉత్తర, పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్ష కురిసే అవకాశం ఉందని, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. పేజి 2లో ▶

### లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థకు

# పూర్వ వైభవం.



2లో

- పదేళ్ల నిర్వహణకు 4,500 కోట్లతో టెండర్లు.
- శాశ్వత సాగునీటి భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.

## విజనరీ నేతతో

### పనిచేయటం గౌరవం- సజ్జన్ జిందాల్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకులు దేశంలో చాలా అరుదుగా ఉన్నారని జిందాల్ సౌత్ వెస్ట్ లిమిటెడ్ చైర్మన్, సీఎండీ సజ్జన్ జిందాల్ అన్నారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్, నియో ఎనర్జీ ప్లాంట్, విజయనగరం పారిశ్రామిక పార్కు పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వచ్చే 25 ఏళ్లలో చేయాల్సిన పనుల గురించి చంద్రబాబు ముందుచూపుతో ఆలోచన చేస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి కోసం నిత్యం పనిచేసే చంద్రబాబు లాంటి నేతలతో కలిసి పనిచేయటం పారిశ్రామిక వేత్తగా తనకు గౌరవమని ఆయన వ్యాఖ్యానించారు. పేజి 2లో ▶

### బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా

# రూ. 8,21,651 కోట్లు





గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన భారీ అప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుతం లేనిపోని అబద్దాలను ప్రచారం చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన తప్పులను తక్కువ చేసి చూపించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన లెక్కలను బయటపెట్టిన ఆయన.. గత పాలకులు రాష్ట్రంపై సుమారు రూ. 8,21,651 కోట్ల అప్పులు , బకాయిల భారాన్ని మిగిల్చారని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం ఎంతో శ్రమతో క్రమబద్ధీకరిస్తోందని వెల్లడించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన భోజనం, బట్టలు , కనీస సౌకర్యాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ ప్రభుత్వం వచ్చాకే విద్యా సంస్థల్లోని వసతులను మెరుగుపరిచి సంక్షేమానికి పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. పేజి 2లో ▶

- అనేక సంస్థలకు వేలకోట్ల బకాయిలు పెట్టిన ఘనులు
- చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు
- నాటి అప్పులు, తప్పులపై కెసిఆర్ స్పందించాలి
- హరీష్ రావు అబద్దాలను కట్టిపెడితే మంచిది
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ వార్నింగ్

## పూటకో సవాల్..

### రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు:



2లో

సంగారెడ్డి: పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి కృష్ణారావు తీరు ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల నటన అద్భుతం

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా



కాంగ్రెస్, భారాస నేతల నటన అద్భుతంగా ఉందని, బిగ్‌బాస్ షోను తలపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. ప్రజలు మీ నాటకాలు చూసి నవ్వుకుంటున్నారు. అబద్దాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే రెండు పార్టీలూ అర్హత సాధిస్తాయని అన్నారు. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రండి. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆధ్వర్యంలో తేదీ, సమయం, వేదిక నిర్ణయిస్తాం. కాంగ్రెస్, భారాస పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం సిద్ధం. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని సంజయ్ అన్నారు.

## రాజధానిపై జగన్ బ్రెయిన్ లేకుండా మాట్లాడుతున్నారు: రాయపాటి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి బ్రెయిన్ లేకుండా మాట్లాడుతున్నారని, ఆయన మాటలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని మాజీ ఎంపీ, తెదేపా నేత రాయపాటి సాంబశివరావు పేర్కొన్నారు. ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఆయన సతీమణి జయశ్రీతో కలిసి గుంటూరులోని రాయపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. పేజి 2లో ▶

# సంపాదకీయం

## నైతికతకు మతం సరిపోదా?

మానవజీవితంలో మతం పాత్ర గురించి ఘనంగా చెప్పి రాజకీయాలను దాని చుట్టూ తిప్పేవారికి సవాళ్లు బయటి నుంచి కంటే లోపల నుంచే ఎక్కువగా వస్తాయి. అయోధ్య రామాలయ నిధుల దుర్వినియోగ వ్యవహారమే ఇందుకు నిదర్శనం. దేశ రాజకీయాలను మత ఆలోచనలతో విపరీతంగా ప్రభావితం చేసిన రామాలయ ఉద్యమం చివరికి అవినీతిలో ఇంతగా చిక్కుకుపోతుందని ఎవరూ ఊహించలేదు. దశాబ్దాల ఆందోళనలు, వివాదాల అనంతరం సుప్రీంకోర్టు తీర్పుతో ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైన తర్వాత కేంద్ర ప్రభుత్వం అవినీతికి ఆస్కారం లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తుందని భక్తకోటి విశ్వసించింది. వందల వేలకోట్ల ఆదాయం వచ్చే ఆలయాల నిర్వహణపై కట్టుదిట్టమైన చట్టపరమైన ఏర్పాట్లు లేకపోతే పరిస్థితి ఏమవుతుందనటానికి రామాలయ వ్యవహారానికి మించిన ఉదాహరణ మరొకటి ఉండదు. ఆలయాలపై ప్రభుత్వాల పర్యవేక్షణ ఉండకూడదని వాదించే వారికి ఇప్పుడు ఎటూ పాలుపోవటం లేదు. రామాలయ నిధుల దుర్వినియోగంపై కొన్ని నెలలకైనా ఏదోవిధంగా దర్యాప్తు పూర్తి అవుతుంది. దోషులుగా తేలిన వారికి ఏదోరకమైన శిక్షలూ పడతాయి. అంతటితో ఈ సమస్య ముగిసిపోతుంది. కేంద్రంతో పాటు యూపీ ప్రభుత్వం కూడా చట్టపరంగా చేయగలిగినదంతా చేసి నైతిక ధర్మాన్ని నిలబెట్టామని గొప్పగా చెప్పుకోవచ్చు. కానీ నైతికధర్మం, నైతిక ప్రవర్తనలో మనం చాలా దిగజారిపోతున్నామని గుర్తించటానికి రామాలయ నిధుల దుర్వినియోగం ఒక సందర్భాన్ని సమకూర్చుతోంది. మతంతోనే మానవజీవితంలో నైతికత పుట్టలేదు. మనుషులు మనుగడకోసమే నైతిక నియమాలను ఏర్పరచుకున్నారు. రాతకోతలు తెలియని, మతగ్రంథాల్లేని వేల ఏళ్ల నాటి ఆదిమసమాజాల్లో కూడా మంచిచెడులను నిర్దేశించే నైతిక నియమాలు ఉన్నాయి. మతాలు పుట్టి వ్యవస్థీకృతం అయిన తర్వాత నైతిక నియమాలను దేవుళ్లే నిర్దేశించారనీ, వాటిని ఉల్లంఘించే వారిని ఇహలోకంలోనూ పరలోకంలోనూ కఠినంగా శిక్షిస్తారనే భావాలకు చాలా ప్రాధాన్యం వచ్చింది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని హిందూమతం అవిచ్ఛిన్నంగా బలంగా కొనసాగుతోందని మనం ఎంతైనా చెప్పుకోవచ్చు. కానీ అది నైతికతనూ, చట్టబద్ధ నడవడినీ ప్రజల్లో నెలకొల్పేవిధంగా ప్రేరేపిస్తోందా? అంటే గట్టిగా చెప్పలేం. మతనమ్మకాలనూ విధులనూ నిష్ఠగా ఆచరించటానికీ రోజువారీ జీవితంలో నైతికప్రవర్తనకూ మధ్య లంకె కుదరటం లేదు. 1982లో ప్రముఖ రచయిత, చరిత్రకారుడు, పాత్రికేయుడైన కుష్వంత్ సింగ్ 'ఉయ్ ఇండియన్స్' అనే పుస్తకాన్ని రాశారు. అప్పటికే ఆయన మతానికీ నైతిక ప్రవర్తనకూ మధ్య సంబంధం ఎంత బలహీనంగా మారిపోయిందో స్పష్టంగా తెలిపారు. మతానికి కేంద్రంగా ఉండాల్సిన నైతికత ఆచరణలో తొలగిపోయిందనీ దాని స్థానంలో వట్టి ఆచారాలు, సంప్రదాయాలు మాత్రమే మిగిలిపోయాయనీ వ్యాఖ్యానించారు. కులవ్యవస్థలో ప్రజలు ఒదిగి ఉండటానికి, గోసంరక్షణలాంటి విషయాలకు ప్రాధాన్యం ఇవ్వటానికి మాత్రమే మతం పరిమితం అయిపోతోందనీ విమర్శించారు. పూజలు చేయటం, దేవాలయాలకు వెళ్లటం, ఉపవాసాలు పాటించటం, తీర్థయాత్రలకు తరలిపోవటం, శుభముహూర్తాలను ఆచరించటం కంటే నైతికవర్తనకు ఎక్కువగా మతం దోహదం చేయాలనీ, కానీ అదెక్కడా కనపడటం లేదని ఘాటుగా విమర్శించారు. మతానికీ నైతికతకూ ఉండాల్సిన సంబంధం గురించి కుష్వంత్‌సింగ్ ఒక్కరే చెప్పలేదు. ఆధునిక సామాజికశాస్త్రానికి ఆద్యుడుగా భావించే మాక్స్‌వెబర్ కూడా నైతికతకూ సమాజ అభివృద్ధికి మధ్య సంబంధాన్ని విశ్లేషించారు. శ్రామిక వృత్తులను పవిత్రమైనవిగా భావించటంతో పాటు కష్టపడి పనిచేయటాన్ని దేవుడికి సేవ చేసినట్లుగా పరిగణించటం, సమయపాలన, పొదుపు, ఒప్పందాలను గౌరవించటం లాంటివి ప్రొటెస్టంట్ మతంలో ప్రధాన నైతిక అంశాలుగా ఉన్నాయనీ, అవే పాశ్చాత్య దేశాల అభివృద్ధికి చోదకశక్తులుగా పనిచేశాయనీ వెబర్ సూత్రీకరించారు. దీంతో అందరూ ఏకీభవించకపోవచ్చు. కొన్ని ఆసియా దేశాల్లో కూడా ఇవి ఉన్నాయనీ వాదించొచ్చు. కానీ వృత్తులను తక్కువగా చూడటం, శ్రమచేసే వారిని హీనంగా పరిగణించటం మన సమాజంలో ఇప్పటికీ ఉంది. ఇదెంతగా గతంలో మన అభివృద్ధిని కుంగదీసిందో లోతుగా పరిశోధిస్తే గానీ పూర్తి నిజాలు తెలియవు. రాజ్యవంశాల ఘనతలను చెప్పుకోవటానికీ, ప్రజాస్వామ్యం మొదలుకుని అన్నిటికి మనమే ఆద్యులమని ప్రకటనలు చేయటానికీ చరిత్ర రచనను పరిమితం చేయాలని మనం గట్టిగా ప్రయత్నిస్తున్నాం. పాఠ్యపుస్తకాలను అటువంటి చరిత్రతో నింపటానికే కసరత్తులు జరుగుతున్నాయి. తమ శ్రమతో, నైపుణ్యంతో సమాజం నడవటానికి కారణమైన వారికంటే పైవర్గాలకు పెద్దపీటవేసి వాళ్లకే విగ్రహపూజలు చేయటం మనకు అలవాటు. అదిప్పుడు ఇంకా ఎక్కువవుతోంది. అనైతిక ప్రవర్తనలను కట్టడిచేసే పదునును మతం కోల్పోతున్న దృశ్యం మనకు అడుగడుగునా కనపడుతుంది. ప్రతి పాపానికీ పరిహారం ఉంటుందనే ఆలోచన నైతికతను నిలదొక్కుకోనీయదు. ఘోరాలనూ నేరాలనూ రకరకాల ప్రాయశ్చిత్తాలతో కడిగేసుకుందామనే వారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. అందుకే మనం అవినీతిని తగ్గించలేక పోతున్నాం. మన చట్టాలు ఘనంగా ఉంటాయి. హీనంగా అమలవుతాయి. ప్రపంచ దేశాల్లోని అవినీతిని అంచనా వేసే 'ట్రాన్సపరన్సీ ఇంటర్‌నేషనల్' అంచనాల ప్రకారం మన దేశంలో నైతికత ఏ మాత్రం మెరుగవ్వటం లేదు. 2016లో భారత్ ర్యాంకు 79 ఉంటే 2025 నాటికి అది 91కి పెరిగింది. ఓటర్లకు డబ్బులను పంచటంలో మనం ఎవ్వరికీ అందనంత స్థాయిలోకి వెళ్లిపోతున్నాం. ఎన్నికలప్పుడు ఒక్కో కుటుంబానికి వేల రూపాయలు చెల్లించటం దక్షిణాది రాష్ట్రాల్లో సర్వసాధారణమైంది. కిందటి లోక్‌సభ ఎన్నికల్లో లక్ష నుంచి లక్షా ముప్పయి అయిదు వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టినట్లు అంచనాలు ఉన్నాయి. ఇందులో అధికారికంగా, చట్టబద్ధంగా ఖర్చుపెట్టింది 10శాతం లోపుగానే ఉంటుంది. మిగతాదంతా అనైతికంగా ఖర్చుపెట్టిందే. ఏ ప్రజాస్వామ్య దేశంలోనూ ఇంతగా ఎన్నికలపై అక్రమ ధనప్రభావం లేదు. అవినీతి సర్వవ్యాప్తం అవ్వటంతో అక్కడక్కడా నీతిగా వ్యవహరించే ఉద్యోగులనూ, పద్ధతి ప్రకారం పన్నులుకట్టే వ్యాపారులనూ, పారిశ్రామికవేత్తలనూ అనుమాన దృష్టితో చూడటమే కాదు.. వాళ్లను అబద్ధాలకోరులుగా భావించటమూ జరుగుతోంది. నిజాయితీగా వ్యవహరించేవారు.. మేం అలా ఉన్నామని.. అవసరార్థం ఎక్కడైనా చెప్పుకోవటం కూడా ఇబ్బందిగా మారటం కంటే దురవస్థ మరొకటి ఉండదు. ట్రాన్సపరన్సీ ఇంటర్‌నేషనల్ లాంటివి పరిమిత సమాచారంతోనే అవినీతిపై ర్యాంకులు ఇస్తున్నాయి. అన్ని రంగాల్లో అవినీతినీ దానివల్ల పోగుపడిన

## మనుస్సున మహారాజు ఉప్పల వెంకటేష్.

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



అమంగల్ మున్సిపల్ 6వ వార్డు గుర్రం గుట్ట బిట్టి యాదమ్మ తండ్రి పేరు ఎల్లయ్య రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ అన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇవ్వడం జరిగింది శు క్రవారం నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్. తన ట్రస్ట ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్.కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా రూ. 8,21,651 కోట్లు

మొదటి పేజీ తరువాయి

సింగరేణి సంస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను డీప్యూటీ సీఎం తీవ్రంగా ఖండించారు. బొగ్గు గనుల కేటాయింపులు, ఉత్పత్తికి సంబంధించి గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించి సంస్థను నష్టాల్లోకి నెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని కాపాడుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని వివరించారు. సింగరేణిలో జరిగిన గత ప్రభుత్వ కాలపు అక్రమ వ్యవహారాలపై తాము విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో, బయటా అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించిన ఆయన, దమ్ముంటే తమతో నేరుగా బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ. 8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని.. అనేక అంశాలపై అబద్దాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్దాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు అనేక విషయాలపై అబద్దాలు చెబుతున్నారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావాలి. బీఆర్ఎస్ నేతలు చెప్పే అవాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకూడదు. సోషల్ మీడియా వ్యవస్థల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అబద్దాల పునాదులపై పదేళ్లపాటు పరిపాలన చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే ప్రభుత్వంపై పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ పార్టీ హయాంలో చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నాం. 2014 నుంచి 2023 వరకు అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేసింది నిజం కాదా? వివిధ మార్గాల ద్వారా మీరు చేసిన అప్పు రూ. 8.21లక్షల కోట్లు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు?అప్పుల అంశంపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందని తగ్గాం. మేం వచ్చాక రూ. 2.08లక్షల కోట్లు చెల్లించాం. 10 శాతం వడ్డీకి కూడా మీరు అప్పులు తెచ్చారు. కట్టాల్సిన వడ్డీని రూ. 34 వేల కోట్ల నుంచి రూ. 11వేల కోట్లకు తగ్గించాం. బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. సింగరేణిపై ప్రతిరోజూ అబద్దాలు చెబుతున్నారు' అని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు:

మొదటి పేజీ తరువాయి

"మంత్రి జూపల్లి సవాళ్లు నిన్నే చూశాం.. ఏమైందో అందరికీ తెలుసు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది ఆయనే. వెంటనే మాట మార్చి గన్‌పార్క్‌కు వెళ్లారు. గన్‌పార్క్‌కు వెళ్లకుండా పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారు. జూపల్లి వాట్సప్‌లో లేఖ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్లు చేసిన అప్పులు లేఖలో రాశారు. తాము వచ్చాక రూ. 1.77లక్షల కోట్లు అప్పు చేశామని జూపల్లే చెప్పారు. ఆర్‌బీఐ వద్ద తెచ్చిన ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మొత్తం చెబుతా. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 1.86లక్షల కోట్లు. ఆర్‌బీఐ తెచ్చిన అప్పులోనే తేడాలు చెప్పారు. ఏం చేయాలో అర్థంకాక డ్యామేజ్ కంట్రోల్ చేసుకుంటున్నారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

# ఏపీ, తెలంగాణలో

## 3 రోజుల పాటు భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో..

వాయవ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మేఘావృతమైన వాతావరణంతో శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

# విజనరీ నేతతో

## పనిచేయటం గౌరవం- సజ్జన్ జిందాల్

మొదటి పేజీ తరువాయి

ఏడాదికి 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నిర్మితం అవుతున్న రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను మరింతగా విస్తరిస్తామని తెలిపారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో స్థానిక యువతీ యువకులకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ తరపున దాదాపు రూ. 50 వేల కోట్ల మేర ఏపీలో పెట్టుబడులు పెడతామని.. ఈ పెట్టుబడులతో 50 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. అంతకుముందు స్టీల్ ప్లాంట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పీరియన్స్ సెంటర్‌ను, మినియేచర్ మోడళ్లను ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. విజయనగరం జిల్లాలో ఏర్పాటు చేస్తున్న జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కు గురించి సజ్జన్ జిందాల్ సీఎంకు వివరించారు. దీని సమీపంలో పర్యాటక రిసార్టును ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ ప్లాంట్ లో తమ సంస్థ రూపొందించిన డిఫెన్స్ డ్రోన్ షీల్డ్ ఏఐ గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి తిరుపతి స్పేస్ సిటీ సహా కర్నూలు డ్రోన్ సిటీలో వసతులను వినియోగించుకోవాలని కోరారు. ప్రకృతి విపత్తులు, డిఫెన్స్ అవసరాల కోసం వినియోగించే ప్రత్యేక వాహనాన్ని జిందాల్‌తో కలిసి సీఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# పచ్చని చెట్లు నరకడానికి వీలు లేదు.

**-పోలీసులు పూజారులకు ముందస్తుగా అవగాహన కల్పన.**

**-చెట్లను నరకడం చాలా సులభం, కానీ చెట్లను పెంచడం చాలా కష్టం.**

**-పచ్చని చెట్లను ఏవ్వరైన ధిక్కరించి నరికితే చర్యలు.**

**-అవగాహనతోనే చెట్లను నరకకుండా అరికట్టడం సాధ్యం.**

**-మెహరం పండుగ సందర్భంగా పచ్చని చెట్టు నరకడానికి వీలులేదు..**

**-అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్ ఆదేశాలను జారీ .**

**-కలెక్టర్ ఆదేశాలను కార్యచరణలో పాటిద్దాంన్న పోలీసులు.**

**కుందుర్పి జూలై 03,జనసముద్రం న్యూస్ ;**

చెట్లును కాపాడడం మనందరి బాధ్యత. కలెక్టర్ ఆదేశాలను కార్యచరణలో పాటిద్దాం అని, స్థానిక పోలీసులు అధికారులు మెహరం పండుగ నిర్వహించే పూజారులుకు పచ్చని చెట్లును నరికి అగ్ని గుండలంలో వేయకూడదుని సూచించారు. ఎండిన కలప గుండలంలో వేసి మెహరం పండుగ నిర్వహించుకోవాలని కోరారు. మెహరం మాటున పచ్చని చెట్లు నరికి అగ్ని గుండలంలో వేసినచో చర్యలు తప్పవని హెచ్చరించారు. కుందుర్పిలో ఈనెల 6న సోమవారం 9రోజుల పెద్దసరిగి కార్యక్రమం చేపట్టుతారు. ఈకార్యక్రమంలో భాగంగా పచ్చని చెట్లును నేలకుల్చివద్దని పోలీసులు చెబుతున్నారు. గతంలోను ఈ పర్వదినం సందర్భంగా ఏన్నో పచ్చని చెట్లును నెలకులిపోయిన విషయం పాఠకులకు విదితమే. ఇప్పటికైనా ప్రజలు అవగాహన కలిగి పచ్చని చెట్లు నరికే సంస్కృతికి చెక్కు పెట్టి ఎండిన చెట్లును అగ్ని గుండలంలో వేయాలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. చెట్టులు ఎక్కడైతే విరివిగా పెరుగుతావో అక్కడ వర్షాలు కురిసిడానికి మేగాలు చల్లబడడానికి చెట్లుచే చల్లని గాలి విచగా మేఘాలు చల్లబడి వర్షాలు కురిసిడానికి దోహదం చేస్తాయి. పచ్చని చెట్లు కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహించి మనకు జనులుకు స్వచ్ఛమైన ఆక్సిజన్ ను గాలి రూపంలో సరఫరా చేస్తుందని దిన్ని మనందరం గుర్తు ఎరగాలి. 2021లో కరోనా మహమ్మరి వ్యాధి ప్రబలి కొంత మంది జనులకు ఈ వ్యాది ప్రభలి అత్యవసరం అయిన ఆక్సీజన్ అందక కొరత ఏర్పడింది.దింతో వందల వేల సంఖ్యలో జనులు మృతి చెందారు.అపుడు తెలిసింది ఆక్సిజన్ విలువ ఏమిటి అని అర్థము ప్రజలుకు చాలామందికి. పచ్చని చెట్లును లేక పోతే తీవ్ర క్షమం ఏర్పడుతుంది. చెట్ల వల్ల పెపకం వలన ఒక్కమాటలో చెప్పాలంటే అనేక ఉపయోగాలు వ్యక్తికి ఆదాయాన్ని సమకూర్చేలా రకాలుగా అధికంగా ఉన్నాయి తప్ప చెట్లు వల్ల నష్టం తక్కువ అని చెప్పవచ్చు. ముఖ్యంగా మెహరం పండుగ సందర్భంగా తహశీల్దార్, పోలీసులు అధికారులు, అటవి శాఖ అధికారులు ప్రజలుకు అవగహన కల్పించేలా జనజాగృతి చేయాలి. అనంతరం చెట్టు ఏవ్వరైన నరికితే చర్లు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు, మేధావులు, పలువురు జర్నలిస్టులు కోరారు. అంతేకాకుండా ప్రకృతిని ప్రతి ఒక్కరు ప్రేమించి , పర్యావరణం కలుషితం కాకుండా పరిరక్షణకు కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై. ప్రతి గ్రామంలోనూ 18 కాపాడి పచ్చని వనం లా పెంచడానికి ఫిక్స్ చేద్దాం అందరం. ఏది ఏమైనా ప్రజలలో అవగాహన కలిగినప్పుడే పచ్చని చెట్టును నరకకుండా ఎంకరించడానికి సాధ్యమవుతుంది.

## రాజధానిపై జగన్ బ్రెయిన్ లేకుండా మాట్లాడుతున్నారు: రాయపాటి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా రాయపాటి సాంబశివరావు మాట్లాడుతూ.. రాజధానిపై జగన్ నిలకడ లేకుండా రోజుకొక మాట మాట్లాడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని కాలయాపన చేశారు. ఇప్పుడు మావిగన్ అంటున్నారు. విజయవాడతోపాటు గుంటూరు-విజయవాడ మధ్య భూములు దొరకడం కష్టం. భూములు, నీటి లభ్యత ఎక్కడ అందుబాటులో ఉంటుందో అక్కడ అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. ఇది తెలియక జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు.

ఆయనకు డబ్బు సంపాదన తప్ప ఏమీ తెలియదని రాయపాటి వ్యాఖ్యానించారు. వయస్సు రీత్యా తాను రాజకీయాల నుంచి విరమించుకున్నానని, నా కుమారుడు రంగబాబు రాజకీయాల్లో కొనసాగుతారన్నారు. ఈ సందర్భంగా రాయపాటి ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలను గవర్నర్ హరిబాబు అడిగి తెలుసుకున్నారు. వారిద్దరూ పార్లమెంటు సభ్యులుగా పనిచేసిన రోజుల్లోని అనుభవాలు, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. హరిబాబు పూరీజగన్నాథస్వామి ఆలయ వైభవం, ఆధ్యాత్మిక విశిష్టత, సంప్రదాయాల గురించి రాయపాటికి వివరించారు.

# ఈ-పంట నమోదుపై జగన్ దుష్ప్రచారం



ఏపీలో ఈ-పంట నమోదుపై ప్రతిపక్ష నేత జగన్ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. అబద్ధాలకు జగన్ అంబాసిడర్‌గా, అసత్యాలకు సాక్షి వేదికగా మారిందని ఆరోపించారు. రైతులను తప్పుదోవ పట్టించే కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, విష ప్రచారాలతో వాస్తవాలను దాచడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఖరీఫ్-2025 సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 53.32 లక్షల మంది రైతులకు చెందిన 117.39 లక్షల ఎకరాల్లో ఈ-పంట నమోదు పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన నమోదుతో పోలిస్తే కూటమి ప్రభుత్వంలో ఈ-పంట నమోదు గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. అలాగే రబీ 2025-26 సీజన్‌లో 99.7 శాతం ఈ-పంట నమోదు పూర్తి చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ంఖంఎఓ÷ూ 2.0 ద్వారా డిజిటల్ ఈ-పంట నమోదులో సాంకేతిక విప్లవం తీసుకొచ్చాం. కృత్రిమ మేథస్సు, జియో-రెఫరెన్సింగ్,

ఉపగ్రహ సాంకేతికత వంటి ఆధునిక విధానాలతో పారదర్శకంగా ఈ-పంట నమోదవుతోంది. రైతులకు సబ్సిడీలు, పంట బీమా, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు వేగంగా అందించాలనే లక్ష్యంతో డిజిటల్ క్రాప్ సర్వేను అమలు చేస్తున్నాం. ఈ విధానం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోంది. కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను చూసి జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. కొబ్బరి ధరల అంశంలో కూడా సాక్షి తప్పుడు కథనాలను ప్రచారం చేస్తోంది. ఇలాంటి వార్తలతో కొబ్బరి మార్కెట్‌ను దెబ్బతీయాలనే కుట్ర జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తప్పుడు ప్రచారాలతో మార్కెట్‌ను ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థకు పూర్వ వైభవం.

మొదటి పేజీ తరువాయి

జగ్గయ్యపేట, జూలై 3 : రాష్ట్రంలో లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువచ్చి 8.2 లక్షల ఎకరాలకు శాశ్వత సాగునీటి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్య పేట నియోజకవర్గంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పర్యటించారు. 15 కోట్లతో అక్కడి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులను ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల రిపేర్లు, పది సంవత్సరాలు పాటు నిర్వహణ పనుల కోసం 4,500 కోట్లతో టెండర్లు పిలుస్తున్నట్లు రామానాయుడు చెప్పారు.వైసీపీ పాలనలో ఇరిగేషన్ రంగానికి 18 వేల కోట్లు అప్పు పెట్టి వెళ్లిపోయాడన్నారు. పోలవరం డయాఫ్రమ్వాల్, అన్నమయ్య తదితర ప్రాజెక్టుల విధ్వంసానికి జగన్ కారకుడు అయ్యాడు అన్నారు. నిర్వహణ పనులు కోసం ఐదేళ్లలో వైసిపి 200 కోట్లు కేటాయిస్తే కూటమి ప్రభుత్వ హయాంలో రెండేళ్లలోనే 1200 కోట్లు ఖర్చు చేసినట్లు రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల కింద 8.2 లక్షలు ఎకరాలు ఆయకట్టు ఉండగా గొడ్డలి పార్టీ విధ్వంసం వల్ల నాలుగు లక్షల ఎకరాలు మూత పడింది అన్నారు. వైకాపా హయాంలో మరమ్మత్తులకు ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడంతో లిఫ్ట్ స్కీములు మూతపడ్డాయి అన్నారు. రాష్ట్రంలో 1023 లిఫ్ట్ స్కీములు ఉంటే కేవలం 166 మాత్రమే పని చేస్తున్నాయని మంత్రి చెప్పారు. 2021 నుండి వేదాద్రి కంచల లిఫ్ట్ స్కీం పనిచేయపోవటానికి వైసిపి ప్రభుత్వ నిర్వాకమే కారణమని ఆయన అన్నారు. 15 కోట్లతో చేపడుతున్న ప్రస్తుత పునరుద్ధరణ పనులు పూర్తి అయితే జగ్గయ్య పేట, నందిగామ నియోజకవర్గాల్లోని 17,366 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించగలదన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వంలో, వేదాద్రి కంచల లిఫ్ట్ స్కీం నిర్వహణ కోసం, 5.36 కోట్లు ఖర్చు చేసి సాగునీరందించామని ఆయన గుర్తు చేశారు. 2027 ఖరీఫ్ సీజన్ నాటికి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 5 ఏళ్ళ వైసిపి పాలనలో ఇరిగేషన్ రంగం విధ్వంస మైందనడానికి ఐడిసినే ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన ఉదహరించారు. రాజధాని విషయంలో జగన్ మావిగన్ అంటూ మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. పూటకో మాట, పేటకో మాట అన్న చందంగా ఉంది ఆయన తీరు అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతిని ఆహ్వానించి అధికారంలోకి వచ్చాక, మూడు రాజధానులు అంటూ మూడుముక్కలాటాడారు అన్నారు. తెలంగాణకు హైదరాబాదు, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధాని నగరాలుగా ఉంటూ లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించి పెడుతున్నాయన్నారు. అలాగే అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ గా ముఖ్యమంత్రి రూపకల్పన చేశారన్నారు. ఫలితంగా ఏటా లక్ష కోట్లు రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఈ లక్ష కోట్లతో 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చు అన్నారు.కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, ఎమ్మెల్యేలు శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్య, ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఐడీసీఎండి తిరుమల రావు, కెడిసి సిఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# పత్తి ఉత్పాదకత పెంపే లక్ష్యం..

# 100 శాతం సబ్సిడీతో పత్తి విత్తనాల పంపిణీ

- మండలంలోని అన్ని రైతు వేదికల్లో పంపిణీ.. హెచ్‌డీపీఎస్ విధానంలోనే సాగు చేయాలని అధికారుల సూచన

**చింతపల్లి, జూలై 3 ; జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పత్తి ఉత్పాదకత మిషన్ కింద రైతులకు 100 శాతం సబ్సిడీతో నాణ్యమైన పత్తి విత్తనాలను ఉచితంగా అందజేస్తోంది. పత్తి సాగులో ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతుల సాగు వ్యయాన్ని తగ్గించి అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.

ఈ పథకం కింద చింతపల్లి మండలంలోని అన్ని రైతు వేదికల్లో శనివారం అర్హులైన రైతులకు పత్తి విత్తనాల పంపిణీ నిర్వహించనున్నారు. రైతులు సంబంధిత రైతు వేదికలకు వెళ్లి విత్తనాలను పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ గురువారం చింతపల్లి రైతు వేదికలో



నిర్వహించిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. పథకం అమలు విధానం, విత్తనాల వినియోగంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ పథకం ప్రకారం ఒక్క రైతుకు ఒక ఎకరానికి సరిపడా పత్తి విత్తనాలు మాత్రమే ఉచితంగా అందజేస్తారు. ఈ పంటను సాగు చేసే రైతుల పొలాలను అధికారులు జియో ట్యాగింగ్ ద్వారా నమోదు చేసి, పంట ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. దీంతో పథకం పారదర్శకంగా అమలవడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలు సమర్థవంతంగా చేరుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

రైతులు ఈ విత్తనాలను తప్పనిసరిగా హెచ్‌డీపీఎస్ (ఎఱూూ -- ఎఱస్త్రష్ట్ర ణవఅంఠఎ ూశ్రీఖ఑ఱఅస్త్ర ూవఎర్‌వఎ) విధానంలో మాత్రమే సాగు చేయాలని సూచించారు. గతంలో వేసిన పత్తి పంట సాళ్ల మధ్యలో ఈ విత్తనాలను వేయరాదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఒక ఎకరం విస్తీర్ణంలో మాత్రమే ఈ విత్తనాలను విత్తాలని తెలిపారు. అదేవిధంగా ఈ పంటకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు కూడా ప్రత్యేకంగా వినియోగించాలని, ఇతర పత్తి పంటలతో కలిపి నిర్వహించకూడదని సూచించారు. శాస్త్రీయ పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులతో పాటు మంచి నాణ్యత కలిగిన పత్తి ఉత్పత్తి సాధ్యమవుతుందని వ్యవసాయ అధికారులు వివరించారు.

ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలతో ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి ఆదాయాన్ని పెంచుకోవాలని అధికారులు కోరారు. మండలంలోని అర్హులైన రైతులందరూ తమకు కేటాయించిన రైతు వేదికలకు హాజరై ఉచిత పత్తి విత్తనాలను పొందాలని విజ్ఞప్తి చేశారు

## వల్భాపూర్‌లో భూముల రీ-సర్వే అవగాహన సదస్సుకు విశేష స్పందన

- భూముల రీ-సర్వేపై అపోహలు వద్దు: అడిషనల్ కలెక్టర్ రవికుమార్
- ప్రభుత్వ భూ రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- వల్భాపూర్‌లో భూముల రీ-సర్వేపై అవగాహన సదస్సు
- రైతులు రీ-సర్వేకు సహకరించాలి: అధికారులు
- భూముల స్పష్టమైన రికార్డులకే రీ-సర్వే: రవికుమార్
- రీ-సర్వేపై సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించండి





**ఎల్కతుర్తి, జూలై 3(జనసముద్రం)**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవికుమార్, ట్రైనీ కలెక్టర్ రోహిత్ నేత, ఆర్డీఓ వెంకటేష్, ఏడీఎస్ఎల్ఆర్ నూర్ సింగ్, ఎమ్మార్వో ప్రసాదరావు, సర్వేయర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. అలాగే గ్రామ సర్పంచ్ పొన్నగంటి శ్వేత శ్రీనివాస్, ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శైలజ, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవికుమార్ మాట్లాడుతూ భూముల రీ-సర్వేపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, భూములకు సంబంధించి స్పష్టమైన రికార్డులు ఏర్పడటానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులందరూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్డీఓ వెంకటేష్ గ్రామస్తులకు, రైతులకు భూ సర్వే ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ పొన్నగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామస్తులందరూ ప్రభుత్వానికి సహకరించి రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా సాగగా, గ్రామస్తులు భూముల రీ-సర్వేకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదినం సందర్భంగా తాగునీటి బోరుబావి ప్రారంభం

- సొంత నిధులతో బోరు వేయించిన మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి.. హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు

**చింతపల్లి, జూలై 3; జనసముద్రంన్యూస్ ప్రతినిది**

దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామంలో మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాయితి జితేందర్ రెడ్డి తన సొంత నిధులతో తాగునీటి బోరుబావిని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. గ్రామంలోని కలగొని రాజశేఖర్ గౌడ్ ఇంటి సమీపంలోని కాలనీలో కొంతకాలంగా తీవ్రమైన



తాగునీటి కొరత నెలకొంది. దీంతో కాలనీ ప్రజలు పలుమార్లు గ్రామ పంచాయతీ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో కాలనీ వాసులు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించి సహాయం కోరారు. ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన జితేందర్ రెడ్డి, తన సొంత నిధులతో బోరుబావిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదినం సందర్భంగా కలగొని రాజశేఖర్ గౌడ్ ఇంటి సమీపంలో బోరుబావి తవ్వించి, మోటార్ ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. బోరుబావి ద్వారా కాలనీలోని కుటుంబాలకు తాగునీటి సమస్య తీరనున్నందున స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాయితి జితేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించడం అభినందనీయమని కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు కలగొని రాజశేఖర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమ నాయక్, దాసరి మారయ్య, సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహ, సందే బిక్షం, నెలపట్ల మురళి, గంటేల నరేష్, ఉడుత లింగయ్య, రామవత్ శ్రీను నాయక్, రామవత్ భగ్గు నాయక్, కలగొని మల్లయ్య, తిరుమని విష్ణు, పూల వెంకటయ్య, సందే వెంకటయ్య, నర్సింహ, రామలింగం, శ్రీను, రాములు, రాశిక శంకర్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో కాంస్య పతక విజేత ఎండీ అమ్రిన్‌కు ఎల్కతుర్తిలో ఘన సన్మానం

- అమ్రిన్ విజయాన్ని ఘనంగా సత్కరించిన యూత్ కాంగ్రెస్
- బాక్సింగ్‌లో ప్రతిభ చాటిన అమ్రిన్‌కు శాలువాతో సన్మానం
- రాష్ట్ర స్థాయిలో రాణించిన అమ్రిన్‌కు అభినందనల వెల్లువ

**ఎల్కతుర్తి, జూలై 3(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో, బాక్సింగ్‌లో కాంస్య పతకం సాధించి



తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన ప్రతిభావంతురాలు ఎండీ అమ్రిన్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ, ఎండీ అమ్రిన్ సాధించిన కాంస్య పతకం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఎల్కతుర్తి మండలానికి కూడా ఎంతో గర్వకారణమని అన్నారు. కష్టపడి సాధించిన ఈ విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి తెలంగాణతో పాటు దేశానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈర భీమ్‌రాజ్, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు యువరాజు, కోరే పున్నం చెందర్, ప్రదీప్, సమీర్, నితిన్, ప్రభాస్, అనుదీప్, బన్నీ, అభిషేక్, దయాకర్, అక్షయ్ తదితరులు పాల్గొని ఎండీ అమ్రిన్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసీల్దార్ విజయలక్ష్మి

**చింతపల్లి, జూలై 3 : జనసముద్రంన్యూస్ ప్రతినిది**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చింతపల్లి మండల కేంద్రంలో మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) విజయలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆమె ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పు, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు తదితర ప్రక్రియలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హత కలిగిన యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో



ప్రతి పౌరుడికి కల్పించిన విలువైన హక్కు అని, దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించి సవరణలు చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సేవలు అందించాలని ఆమె ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ జీపీవో నాగయ్య, బీఎల్‌వోలు అరుణ, అంజలి, మేఘమాల, బీఎల్ఏలు ఎర్ర కిరణ్, ఎం.డి. రియాజ్, గోవింద్, రవి పాల్గొని ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేస్తూ అవసరమైన సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకున్నారు.

## ఘనంగా ప్రపంచ మెకానిక్స్ డే వేడుకలు

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ప్రపంచ మెకానిక్స్ డే సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని అయ్యప్ప కొండ ఆవరణలో ఆమనగల్లు టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘసేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, శ్రీరామ ఆటో మొబైల్ సత్యం ముఖ్య అతిథిగా హాజరై టూ వీలర్ మెకానిక్ సృష్టికర్త గాట్లీబ్ డైమ్లర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అసోసియేషన్ సభ్యులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ మెకానిక్ వృత్తి సమాజానికి ఎంతో కీలకమైన సేవ అని అన్నారు. ప్రజల నిత్యజీవితంలో వాహనాల నిర్వహణలో మెకానిక్‌ల పాత్ర అమూల్యమని కొనియాడారు. నైపుణ్యంతో, కష్టపడి పనిచేసే మెకానిక్‌లు ఆర్థికాభివృద్ధికి కూడా తమ వంతు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకుని



స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పర్వతాలు, ఉపాధ్యక్షులు రాఘవేందర్, కోశాధికారి శ్రీను, గౌరవ అధ్యక్షులు కృష్ణ, నరసింహ, కొండల్, లక్ష్మణ్, నర్సింహ, మల్లేష్, జంగయ్య, శ్రీను, వెంకటేష్, రవి, మల్లేష్, మహేష్, రాజు, విజేందర్, శ్రీను, రాజు, విక్రమ్ సింగ్, క్రాంతి, శివ, సురేష్, రామన్న మిత్ర మండలి సభ్యులు శ్రీను నాయక్ లక్ష్మీపతి రవి ప్రేమ్ మహేష్ తదితరులు ఉన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**జన సముద్రం న్యూస్ జులై 3.దేవరకొండ.జిల్లా. నల్గొండ**

ప్రవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన బిఆర్ఎస్వీ సమావేశం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర



ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు తరగతి గదులు మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్, డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ కావటి వెంకటేష్, పిల్లి పరమేష్, పంది హరికృష్ణ,లింగం,అనిల్,రవి తదితరులు ఉన్నారు.

## ప్రజలు తమ ఓట్లను పునరుద్ధరించుకోవాలి. దొంగ ఓట్లు నమోదు కాకుండా తమ వంతు కృషి చేయాలి.

**జనసముద్రం న్యూస్ జూలై 03 బ్యూరోచీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం రంగనాయకుల గుట్ట ప్రాంతంలో137 హోలింగ్ బూత్ పరిధిలోఎశ్రీ0 విజయలక్ష్మి ప్రతి ఇంటికి తిరుగుతూ తమ వద్ద ఉన్న ఓటర్ ఫార్మ స్ఆ ఇంట్లో ఉన్న వారి వివరములతో ఫిలప్ చేయించిన ఫార్మ్స్ పై ఓటర్స్ సంతకాలు తీసుకొని, తాను సంతకం చేసిన రిసీ ప్ట్(రసీదు)ను

బి ఎల్ ఓ విజయలక్ష్మి ఇంటి నెంబర్3.1.88



నివాసంలో ఉంటున్న ఓటర్స్.రామావఝులరవికుమార్ లక్ష్మి దంపతులకు అందిస్తున్న చిత్రం.

ప్రజలుఅందరూ ఓటర్ ఫామ్స్ పూర్తిచేసి తమ ఓట్లను పునరుద్ధరించుకోవాలని, దొంగ ఓట్లు నమోదు కాకుండా త మ వంతు ప్రయత్నం చేయాలని రవికుమార్ కోరారు.

## అల్లాపూర్ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యల్ని లేకుండా వారి కష్టాలను తీరుస్తున్న ఎమ్మెల్యే మాధవరం





జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 3

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు అల్లాపూర్ డివిజన్లోని పర్వత్ నగర్ ,గాయత్రి నగర్ లో నూతన పైప్ లైన్ పనులకు 53.50 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ళ కాలంలో అల్లాపూర్ డివిజన్ ను వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసామని.. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్..ఆనాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నిధులు కొరత లేకుండా అభివృద్ధికి సహకరించారని ..ఒకప్పుడు వర్షం వస్తే అల్లాపూర్ లో ఎక్కడి కక్కడ బురద కాలువలు .. అస్త వ్యస్త రోడ్లు ఉండేవని.. కానీ నేడు సిసి రోడ్లు మరియు బీటీ రోడ్లతో దాదాపు 90% పనులు పూర్తి చేసుకున్నామని ..పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేద్దాం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఆనాడు జరిగిన అభివృద్ధి తప్ప నేడు ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదని ఆయన అన్నారు ..

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ మెంబర్ షిప్ ఇంచార్జి గజ్జల నగేష్, మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్.. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య ,నూర్ ,మొయిజ్, సంజీవ్ ,పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు ..

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 3**

కూకట్పల్లి అల్లాపూర్ డివిజన్లోని జరుగుతున్న తీరును పరిశీలించారు.. ప్రధానంగా ప్రజల వద్దకు వెళ్లి బిఎల్ఎ, బిఎల్ఓ ల పనితీరు మరియు ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేశారు.. ముఖ్యంగా ప్రజలు ఈ విషయంలో గందరగోళం పడాల్సిన అవసరం లేదని.. తమ ఓటు హక్కు కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కొద్ది సమయాన్ని కేటాయించి



ఓటును పరిరక్షించుకోవాలని అన్నారు.. అలాగే ఏమైనా సందేహాలు ఉంటే అధికారులు పూర్తి సమాచారం తెలియపరుస్తారని ..లేదంటే అన్నివేళలా తాను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ మెంబర్ షిప్ ఇంచార్జి గజ్జల నగేష్, మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్.. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య ,నూర్ ,మొయిజ్, సంజీవ్ ,పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు ..

# పోలీసుల రక్షణతో స్కూలు నిర్మాణం పనులు : తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జులై 3.**

**- చిన్న రైతుల భూత్యాగానికి పెద్ద రైతుల అడ్డుకట్ట...?**

**- యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి భూ గ్రహణం...?**



పినపాక మండలం,గోపాలరావుపేట గ్రామంలో సుమారు రూ .200 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి స్థలం విషయంలో మొదటినుంచి వివాదాలే. పాఠశాల నిర్మాణ స్థలాన్ని స్థానిక , జిల్లా సర్వేయర్ లు సర్వే చేసి సర్వే నెంబర్ 128 ప్రభుత్వ స్థలం అని నిర్ణయించారు. నిర్మాణం మొదలయ్యాక గ్రామంలో పాఠశాల నిర్మాణం జరిగితే గ్రామం అభివృద్ధి చెందుతుందని ప్రయత్నించిన కుటుంబం నుంచే అడ్డంకులు మొదలయ్యాయి. అదే అభివృద్ధి కోరి 5 నుండి 10 గుంటల మీద ఆధారపడి ఉన్న 30 మంది గ్రామస్థులు కూడా ముందుకొచ్చి పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రభుత్వం స్కూల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పనులు మొదలయ్యాయి. ఇంతలో మరలా పాఠశాలను స్వాగతించిన బొలిశెట్టి కుటుంబానికి చెందిన కొందరు పెద్దలు నిర్మాణ స్థలంలో 7 ఎకరాలు భూమి తమ వారసత్వ పట్టా అని జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. దానితో పనులు కొన్ని రోజులు ఆస్థలంలో ఆగాయి. తాజాగా ఆ వివాద స్థలాన్ని సందర్శించి స్థానిక తహసీల్దార్, సర్వేయర్లతో విచారించి ప్రభుత్వ భూమిగా తేల్చారు. కాగా శుక్రవారం మళ్లీ పనులు ఆపగా తహసీల్దార్ జి.శ్రీనివాస్ రెడ్డి ఫిజికల్గా మీ స్థలం ప్రభుత్వ భూమి అయిన సర్వే నెంబర్ 128 లో ఉంది. పట్టాలో 512 గా ఉంది అని తేల్చారు. ఇన్నాళ్లు సాగుచేసుకుంటున్నది ప్రభుత్వ భూమి అని తేల్చారు. అడ్డు పడితే పోలీసుల సహాయం తీసుకోవడానికైన వెనకాడ బోమని తహసీల్దార్ స్పష్టం చేసినట్లు తెలుస్తుంది.ఇట్టి విషయమై బాధితులు కోర్టు మెట్లు ఎక్కనున్నట్లు సమాచారం. పెద్ద వారిని ఆదర్శంగా తీసుకొని చిన్నా, చితక రైతులు తమకున్న ఆధార భూమిని ఏ ప్రయోజనం ఆశించక ప్రభుత్వానికి అప్ప జెప్పాక మళ్ళీ ఈ వివాదాలు జరుగుతుండడంతో ప్రజలు నివ్వెర పోతున్నారు. గ్రామ ప్రయోజనమే లక్ష్యంగా చిన్న రైతులు చేసిన భూత్యాగానికి విలువ లేకుండా జరుగుతున్న పరిణామాలు, ఆటంకాలను స్థానిక అధికారులు అడ్డుకట్ట వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నారు.

# నాంపల్లి ప్రాంగణం పరిరక్షణకు ఉద్యోగుల ఆందోళన

**హనుమకొండ జూలై 3(జనసముద్రం)**




పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరిధిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే చర్యలను వ్యతిరేకిస్తూ జానపద గిరిజన విజ్ఞాన పీఠం టీచింగ్, నాన్-టీచింగ్, నాలుగో తరగతి ఉద్యోగులు శుక్రవారం ప్రాంగణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, నాంపల్లి ప్రాంగణం కేవలం భౌతిక ఆస్తి మాత్రమే కాదని, తెలుగు భాష, సాహిత్యం, జానపద మరియు గిరిజన సంస్కృతుల అధ్యయనానికి కేంద్రబిందువుగా నిలిచిందని పేర్కొన్నారు. ఇలాంటి చారిత్రక, విద్యా ప్రాధాన్యం కలిగిన ప్రాంగణాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ద్వారా విద్యా రంగానికి, సాంస్కృతిక వారసత్వానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలుగు సంస్కృతి, జానపద సంపద, గిరిజన విజ్ఞాన పరిరక్షణ కోసం ఏర్పాటైన ఈ పీఠం భవిష్యత్తు దెబ్బతినకుండా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని నాంపల్లి ప్రాంగణాన్ని పూర్తిగా పరిరక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతూ విద్యాసంస్థల ఆస్తులను ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలన్నారు.నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు నినాదాలు చేస్తూ, విశ్వవిద్యాలయ ఆస్తుల పరిరక్షణపై తమ గళాన్ని వినిపించారు. ప్రాంగణాన్ని ప్రైవేటీకరించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ చూరపల్లి రవికుమార్, గోపాల్ రెడ్డి, డాక్టర్ గంప సతీష్, సోనబోయిన సతీష్, ఆంజనేయులు, అశోక్, కస్తూరిబా, సులోచన తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# భూ సర్వే ప్రక్రియలో రెవెన్యూ గ్రామాల హద్దుల నిర్ధారణతో సమస్యల పరిష్కారం,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 3, 2026:**





ప్రభుత్వ ఆదేశం ప్రకారం మంచిర్యాల జిల్లాలో భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రెవెన్యూ గ్రామాల హద్దుల నిర్ధారణతో సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా ప్రస్తుతం మోకాలో వినియోగిస్తున్న రోడ్డు (దారిని) సైతం మ్యాపింగ్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వంటశాల, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ, విద్య బోధన తీరును పరిశీలించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులను అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, రెవెన్యూ రికార్డులతో సరి చూసి దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పేరం వెంకటేశ్వరరావు.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జులై 3.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పేరం వెంకటేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువతను, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు.
పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.
పేరం వెంకటేశ్వరరావు నియామకాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో పినపాక మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి పేరం వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

# సి.ఎం.ఆర్. నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 3, 2026: మంచిర్యాల**





జిల్లాలో సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, టాస్క్ ఫోర్స్ ఓ.ఎస్.డి. శ్రీధర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించి సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, రైస్ మిల్లర్లు లక్ష్య సాధన దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు చేయవలసిన చెల్లింపులను త్వరగా పూర్తి చేయాలని, డీలర్లకు కేటాయించిన ప్రకారంగా ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని తెలిపారు. డిఫాల్టర్లు త్వరగా బకాయిలు 70 శాతం వరకు చెల్లించాలని, ఆగస్టు 31వ తేదీ లోగా సి ఎం ఆర్ డెలివరీ పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంకటహర చతుర్థి సందర్భంగా వేయి స్తంభాల ఆలయంలో ఉత్తిష్ట గణపతికి ప్రత్యేక అభిషేకాలు

**•ప్రధానార్చకులు గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో**

**హనుమకొండ, జూలై 3:(జనసముద్రం)**



చారిత్రక వేయి స్తంభాల ఆలయంలో శుక్రవారం సంకటహర చతుర్థి సందర్భంగా ఉత్తిష్ఠ గణపతికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.కాకతీయుల కాలం నాటి ఉత్తిష్ఠ గణపతిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా గణపతికి గణపతి అధర్వణ శీర్ష ములమంత్రాలతో పంచామృతాభిషేకం, నారికేళ జలాభిషేకం, కుంకుమ-హరిద్రా లేపనాభిషేకం నిర్వహించారు.శీఘ్ర కారుణ్యకుడైన ఉత్తిష్ఠ గణపతి భక్తుల విపత్తులను తొలగించి, గ్రహబాధలను నివారించి, శుభఫలితాలను ప్రసాదిస్తాడని వేదపండితులు వివరించారు.వేదాల్లో గణపతి ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, ఋగ్వేద కాలంలో గణపతి విశేషణాలు ఇంద్రుడిని సూచించగా, యజుర్వేదంలో గణపతిని రుద్రుని రూపంగా భావించినట్లు వైదిక బృందం పేర్కొంది. “నమో గణేభ్యో గణపతిభ్యశ్చ వో నమః” అనే రుద్రనమక వాక్యం గణపతి మహిమను తెలియజేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి డి.అనిల్ కుమార్, వైదిక బృందానికి చెందిన గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ, అవధాని, ప్రణవ్ తదితరులు పాల్గొని అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు.అలాగే హనుమకొండ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తన బంధువులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# విద్యార్థినులకు ఆరోగ్యశీపై ప్రత్యేక శ్రద్ధ అవసరం : డాక్టర్ వేణు.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జులై 3.**



పినపాక మండలం, ఎల్చిరెడ్డిపల్లి కేజీబీవీ హాస్టల్‌లో శుక్రవారం జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తహీనత (అనీమియా) నివారణకు పోషకాహారం తీసుకోవడం, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లు వంటి ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఎదురైతే సంకోచించకుండా వైద్యులను సంప్రదించాలని, జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ఆరోగ్యవంతమైన విద్యార్థినులే భవిష్యత్తులో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతారని పేర్కొన్నారు.విద్యార్థినులకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు సరిగ్గా కడుక్కోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. సరైన హ్యాండ్‌వాష్ విధానాన్ని ప్రదర్శన ద్వారా వివరించారు.అనంతరం హాస్టల్‌లోని వంటగది, భోజనశాల, స్టోర్‌రూమ్, మరుగుదొడ్లు, వసతి గదులను పరిశీలించి పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలు అందించారు అనంతరం విద్యార్థినులు అడిగిన పలు ఆరోగ్య సంబంధిత ప్రశ్నలకు డాక్టర్ వేణు సమాధానాలు ఇచ్చి, ఆరోగ్య పరిరక్షణకు పాటించాల్సిన సూచనలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రెండు 2 దశాబ్దాల రాజకీయ ప్రస్థానం విజయ పరంపరలే అధికం.



**•ముక్కు సూటి రాజకీయమే ముఖ్యమంత్రిని చేసింది.**

**జన సముద్రం న్యూస్ జూలై 03 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

యువ నేతగా అన్ని వర్గాల ప్రజలకు దగ్గరగా ఉంటూ ప్రజలతో పార్టీ కేడర్ తో ప్రతినిత్యం సన్నిహితంగా ఉంటూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన కొద్దిమంది నేతలలో ముఖ్యమంత్రిశ్రీ రేవంత్ రెడ్డి ఒకరు జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టే నైజం శ్రీ రేవంత రెడ్డిని ముఖ్యమంత్రి గా చేసిందని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ పేర్కొన్నారు. కొండనైనాఢీకొట్ట గల గుండె ధైర్యం ఉన్న నేతగా ప్రజలచే గుర్తింపు పొందిన రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతూ ప్రజలలో దూసుకుపోవడంతో ప్రజలు ముఖ్యంగా యువత అధిక సంఖ్యలో రేవంత్ రెడ్డిని సమర్థించడంతో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించగలిగారని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు. రామా వజ్జల రవికుమార్ తెలిపారు. దైవానుగ్రహంఅధిష్టానం ఆశీస్సులు, నేతలు, పార్టీ క్యాడర్‌సపోర్ట్‌అధికంగా ఉన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో దశాబ్ద కాలం ముఖ్యమంత్రిగా ప్రజా సేవ లో నిరంతరం పాల్గొనాలని ప్రజలు కోరుతున్నట్లు రామా వజ్జల తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఏఐటీయూసీ






**•నేరేడ్మెట్ అడ్డా నూతన కమిటీ ఏర్పాటు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 03**

భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో నేరేడ్మెట్ అడ్డా నూతన కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కే. రవిచంద్రన్ హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏఐటీయూసీ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఏర్పాటైందని తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలు, హక్కులను సాధించడంలో ఏఐటీయూసీ ముందుండి పోరాడుతోందన్నారు. రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులందరూ సంక్షేమ మండలిలో సభ్యులుగా చేరి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు కూడా సంక్షేమ మండలిలో సభ్యత్వం పొందవచ్చని వివరించారు.మల్కాజిగిరి మండల సీపీఐ కార్యదర్శి శ్రీ కాసర్ల నాగరాజు మాట్లాడుతూ, మండల పరిధిలోని అన్ని అడ్డాల్లో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. స్థానిక కార్మికులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా సంఘం అండగా ఉంటుందని చెప్పారు.

ఈ సమావేశానికి శ్రీ జె. వెంకటరమణ అధ్యక్షత వహించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నూతన కమిటీ సభ్యులు:

- అధ్యక్షుడు: బి. శంకర్ గౌడ్
- కార్యనిర్వాహక అధ్యక్షుడు: మధుసూదన్
- ఉపాధ్యక్షులు: పి. పోచయ్య, డి. ఆనంద్
- ప్రధాన కార్యదర్శి: జె. వెంకటరమణ
- జాయింట్ కార్యదర్శులు: తులసీరామ్, కలమ్మ, శాంతాబాయి
- కమిటీ సభ్యులు: పి. నరసింహ, బి. రవి, తులసీరామ్, రాథోడ్ సుధాకర్, బాబు నాయక్, జవాన్ హరి నాయక్ తదితరులు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# కేసీఆర్ చేసిన అప్పులు రూ.8,21,651 కోట్లు

- బీఆర్ఎస్ కు వెనుకా.. ముందు ఏమీ లేదు
- మేం చేసిన అప్పులు లక్ష 77 వేల కోట్లు అప్పులు చేశాం
- మీరు చేసిన అప్పులకు రూ. 2,08,681 కోట్లు చెల్లించాం
- అబద్దాలతో విష ప్రచారం నిజాలతో నిఖార్సుగా
- ప్రజలముందుకు మేము డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై హరీష్ రావు, కేటీఆర్ చేస్తున్న విమర్శలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిప్పులు కురిపించారు. ఎవరి స్థాయి ఏమిటనేది ఇప్పటికే ప్రజలు నిర్ణయించారు. అయినా స్థాయి అనేది పుట్టుకను బట్టి రాదు.. ప్రజాజీవితంలో పోషించే పాత్రను బట్టి వస్తుందని కేటీఆర్, హరీష్ రావులకు భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో చురకలు అంటించారు. శుక్రవారం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్ల పాటు అధికారంలో ఉండి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. ఇప్పుడు అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రచార అస్త్రాలుగా అబద్ధాలు

పదేళ్లలో జరిగిన అడ్డగోలు దోపిడీ, అప్పులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. ఆ అస్తవ్యస్త పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నంలో మేమున్నాం. అబద్ధాలను ప్రచార అస్త్రాలుగా మార్చుకుని, 'గోబెల్స్' ప్రచారానికి పాల్పడటం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందని అన్నారు. పాలనపై దృష్టి సారిస్తూ, రాష్ట్ర ప్రతిష్టను దృష్టిలో ఉంచుకుని ఇప్పటివరకు వాస్తవాలను వెల్లడించడానికి సంయమనం పాటించాం. ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా నిరంతరం విషప్రచారం సాగిస్తుంటే, చూస్తూ ఊరుకోవడం రాష్ట్రానికి మరింత నష్టదాయకమని ఆయన పేర్కొన్నారు.హరీష్‌రావు, కేటీఆర్‌ల వైఖరిపై విస్మయం వ్యక్తం చేస్తూ, "ఒకవైపు ముఖ్యమంత్రికి, మంత్రులకు ఛాలెంజ్ విసురుతూనే, మరోవైపు మళ్లీ కేసీఆరే అధికారంలోకి వస్తారని మీరే చెప్పుకుంటున్నారు. అటువంటప్పుడు మధ్యలో మీ పాత్ర ఏమిటి? మీరు ఏం మాట్లాడుతున్నారో మీకే అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలను పోగేసి ప్రచారం చేయడం తప్ప, ప్రజలకు మీరు చేసిందేమీ లేదని భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శించారు. అబద్ధాల పునాదుల మీద ఏ ఆర్థిక వ్యవస్థను నిర్మించలేమని, వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అడ్డగోలుగా అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన అన్నారు. ఆర్థిక విధ్వంసం చేసిన మీరే ఇవాళ నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో హరీష్‌రావు, కేటీఆర్‌లు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆయన ఖండించారు.బీఆర్ఎస్ హయాంలో అంటే 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అప్పుల చిట్టా మా దగ్గర స్పష్టంగా ఉంది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి లోబడి చేసినవి, కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న ప్రభుత్వ గ్యారంటీ రుణాలు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, డిస్కంల బాకీలు.. ఇలా అన్ని రకాల అప్పులను కలిపితే మొత్తం రూ. 8,21,651 కోట్లు. ఇది వాస్తవం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ అప్పులన్నీ కేసీఆర్ ప్రభుత్వం చేసినవేనని, వీటికి వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ సాక్షిగా అప్పులపై శ్వేతపత్రం విడుదల చేశామని ఈ సందర్భంగా భట్టి గుర్తుచేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు సంబంధించి కేవలం రెండున్నరేళ్లలోనే ప్రజాప్రభుత్వం రూ. 2,08,681 కోట్లను అసలు, వడ్డీల రూపంలో బ్యాంకులకు చెల్లించిందని ఆయన ప్రకటించారు. కేవలం రూ. 3 లక్షల కోట్లే అప్పు చేశామని హరీష్‌రావు అబద్ధాలు చెబితే, మరి రిజర్వ్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వ ఖాతాల నుంచి కట్టేసిన ఆ భారీ మొత్తం దేనికో వారే సమాధానం చెప్పాలి" అని సవాల్ విసిరారు.ప్రతిపక్ష నేతల వైఖరిపై విమర్శలు గుప్పిస్తూ గతంలో మీరు పాలన చేశారు, భవిష్యత్తులోనూ కేసీఆరే వస్తారని మీరే చెప్పుకుంటున్నారు. అటువంటప్పుడు మధ్యలో మీరు చేసే ఈ హంగామా దేనికోసం? గతం లేదు, భవిష్యత్తు లేదు.. కనీసం నైతికత అయినా ఉండాలి కదా!" అని ఆయన ఎద్దేవా చేశారు. ?అబద్ధాల పునాదుల మీద రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఇబ్బందుల్లోకి నెట్టేసిన వారు, ఇప్పుడు ఆ అప్పులను దాచాలని చూడటం సాధ్యం కాదని, రికార్డులన్నీ ప్రజల ముందున్నాయని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్ర ప్రతిష్టను కాపాడాలన్న ఉద్దేశంతోనే ఇంతకాలం మౌనంగా ఉన్నామని, కానీ అబద్ధపు ప్రచారాలు పెరగడంతో వాస్తవాలను బయటపెట్టాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన అప్పులను సమర్థవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఒకవైపు నెలనెలా ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తూనే రైతు భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజాప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్లే.. ఇదంతా సాధ్యమవుతోందని ఆయన స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ బ్యాంకుల వద్ద 10% నుంచి 10.5% వరకు భారీ వడ్డీ రేట్లతో అప్పులు తెచ్చి రాష్ట్రంపై పెనుభారం వేసిందని ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఆ అప్పులను డెబిట్ రీస్ట్రక్చరింగ్ ప్రక్రియలోకి తీసుకువచ్చిందని చెప్పారు. దీనివల్ల 2025-26 నుంచి 2031-32 మధ్య కాలంలో చెల్లించాల్సిన రూ. 34,058 కోట్ల రుణ భారాన్ని, రూ. 11,915 కోట్లకు తగ్గించామని చెప్పారు. దీని ద్వారా రాష్ట్రానికి రూ. 22,142 కోట్లు ఆదా జరిగిందని అన్నారు. అడ్డగోలుగా అప్పులు తెచ్చిన వారు, ఇలాంటి ఆర్థిక నిర్వహణపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిప్యూటీ సీఎం డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం అప్పులను ఎలా దాచిపెట్టిందో భట్టి విక్రమార్క వివరించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల కోసం కార్పొరేషన్ల పేరుతో భారీగా అప్పులు తీసుకున్నారు. అప్పట్లో ఆ అప్పులను రైతులే కడతారని, పన్నుల ద్వారా వసూలు చేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు ఆ అప్పులను, వడ్డీలను చెల్లించేది ఎవరు? రాష్ట్ర ప్రభుత్వం కాదా? ప్రజల పన్నులతోనే కదా ఈ భారాన్ని మోస్తున్నాం? వాటన్నింటినీ అప్పులుగా చూపించకుండా గత పాలకులు రాష్ట్రాన్ని మోసం చేశారు" అని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పారదర్శకంగా ప్రజల ముందుంచుతున్నామని, వ్యవస్థలను ప్రక్షాళన చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం చెల్లిస్తున్న ప్రతి రూపాయి వెనుక ప్రజల కష్టం ఉందని, దీనిని ప్రతి ఒక్కరూ సీరియస్‌గా ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం కాకుండా, సభకు వచ్చి వాస్తవాలపై చర్చించాలని ఆయన ప్రతిపక్ష నాయకులను సవాల్ చేశారు.

## సింగరేణిపై విషప్రచారం ఆపండి!

సింగరేణి సంస్థపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని భట్టి విక్రమార్క తప్పుబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, వనరులు రాష్ట్రానివి. పదేళ్ల మీ పాలనలో సింగరేణికి కొత్తగా ఒక్క కోల్ బ్లాక్‌నైనా తీసుకువచ్చారా? కనీసం ఉత్పత్తి అయిపోయి మూతపడిన మైనింగ్ బ్లాకులకు బదులుగా కొత్తవి తెచ్చారా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులను భారీగా విస్తరించిన కేసీఆర్ ప్రభుత్వం, వాటికి అవసరమైన బొగ్గు గనులను మాత్రం ఎందుకు సమకూర్చలేదని ఆయన తీవ్రస్థాయిలో నిలదీశారు. కేంద్రం వేలం వేసిన కోల్ బ్లాకుల్లో పాల్గొని సింగరేణికి ఆ గనులను ఎందుకు దక్కించుకోలేదు? సింగరేణికి గనులు వస్తే రాయల్టీ రూపంలో వచ్చే ఆదాయం తెలంగాణకే చెందేది కదా? అటు కొత్త గనులు తేరు, ఇటు వేలంలో పాల్గొనరు.. అంటే రాష్ట్రంలో బొగ్గు కొరత సృష్టించి, విద్యుత్ ప్రాజెక్టులను సంక్షోభంలోకి నెట్టడమే మీ ఉద్దేశమా?" అని భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ లబ్ధికోసం అబద్ధపు ఛాలెంజ్‌లు విసిరే బీఆర్ఎస్ ను ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని అన్నారు. సింగరేణి కాలరీస్‌లో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందంటూ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అస్తిత్వం, కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు చేస్తున్న దుష్ప్రచారమని ఉప ముఖ్యమంత్రి మండిపడ్డారు. సింగరేణి సంస్థలో ఎటువంటి అక్రమాలకు తావులేదని, సంస్థ భద్రత కోసం అత్యున్నత స్థాయి జియో-ఫెన్సింగ్ వ్యవస్థ ఉందని ఆయన స్పష్టం చేశారు.కోయగూడెం, సత్తుపల్లి-3 వంటి బొగ్గు బ్లాకులను సింగరేణికి దక్కకుండా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన మండి పడ్డారు. వాటిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడంలో కేసీఆర్ సర్కార్ పాత్ర ఉందన్నారు. దాదాపు 65 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్న సత్తుపల్లి-3 బ్లాకును ప్రైవేటు వారికి ఎందుకు ఇచ్చారు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణిని ఆర్థికంగా దెబ్బతీసి, థర్మల్ పవర్ ప్రాజెక్టులకు బొగ్గు కొరత సృష్టించి, ప్రైవేటు వ్యక్తుల నుంచి బొగ్గు కొనుగోలు చేయాలన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచన అని ఆయన ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తుంటే, ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారంతో సంస్థ ప్రతిష్టను మంటగలుపుతున్నారని భట్టి విమర్శించారు. బొగ్గు మాయమైందన్న ఆరోపణలను ఖండించిన ఆయన, సింగరేణిలో వ్యవస్థలు చాలా పటిష్టంగా ఉన్నాయి. ఒక్క కేజీ బొగ్గు కూడా అక్రమంగా బయటకు వెళ్లే అవకాశం లేదు. తెలంగాణ ప్రజల ఆస్తిని, 40 వేల మంది కార్మికుల జీవితాలను దెబ్బతీసేలా ప్రతిపక్షాలు వ్యవహరించడం సరికాదని ఆయన హెచ్చరించారు.ప్రతిపక్షాలు పదే పదే బొగ్గు మాయమైందని చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం సవాలుగా తీసుకుంది. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారు. "సింగరేణి సంస్థ సొంత బిడ్డ వంటిది. 40 వేల మంది కార్మికుల జీవితాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. సంస్థపై అనవసరపు అభాండాలు వేయడం తెలంగాణకే నష్టం. ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని సింగరేణి విజిలెన్స్ డైరెక్టర్‌ను ఆదేశించాను. వారు సమగ్ర విచారణ జరిపి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారు. వాస్తవాలు ప్రజల ముందుంచే బాధ్యత మాదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.సింగరేణి సంస్థను, సంక్షేమ పథకాలను అప్రతిష్టపాలు చేసేందుకు ప్రతిపక్ష నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సౌకర్యాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేని ప్రతిపక్ష నేతలు హరీష్‌రావు, కేటీఆర్‌లు రాజకీయ లబ్ధి కోసం దిగజారి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లలో ఇరిగేషన్, రోడ్ల నిర్మాణాల పేరుతో ఎస్-ఎస్ఆర్ రేట్లు పెంచిన మీరు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలు తినే ఆహారానికి గానీ, వారి కాస్మెటిక్ ఛార్జీలకు గానీ రేట్లు ఎందుకు పెంచలేదు?" అని ప్రశ్నించారు. డైట్ ఛార్జీలను ఆరు నుంచి తొమ్మిది నెలల పాటు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని ఆయన దుయ్యబట్టారు.ప్రస్తుత ప్రభుత్వం బాధ్యత చేపట్టిన తర్వాత హాస్టళ్ల నిర్వహణను పూర్తిగా ప్రక్షాళన చేశామని భట్టి వివరించారు. పిల్లల కాస్మెటిక్ ఛార్జీలను 200% పెంచాము. డైట్ ఛార్జీలను ప్రతి నెలా మొదటి వారంలోనే అందేలా స్ట్రీమ్ లైన్ చేశాము. నాణ్యతతో కూడిన దుస్తులు, షూస్, పుస్తకాలను ఓపెన్ టెండర్ల ద్వారా పారదర్శకంగా అందిస్తున్నాము. టెండర్ విలువ రూ. 1,142 కోట్లు ఉంటే, గతంలో రూ. 2,000 కోట్ల మేర దోపిడీ జరిగిందని ఆరోపించిన వారు, ఒకసారి రూ. 3,000 కోట్లు అని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?" అని నిలదీశారు.ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న మంత్రులపై అడ్డగోలు విమర్శలు చేయడం ప్రతిపక్షాలకు తగదని ఉప ముఖ్యమంత్రి హితవు పలికారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, దోపిడీకి కారణమైన కేసీఆర్ గారు ఎందుకు బయటకు రారు? ఈ అప్పులు, ఈ దోపిడీపై చర్చకు ఆయన ఎందుకు సిద్ధపడరు? ప్రతిపక్ష నాయకులుగా కనీస నిబద్ధత, బాధ్యత లేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. ?ప్రభుత్వం ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహిస్తోందని, నిరాధారమైన ఆరోపణలతో రాష్ట్రాన్ని, సమాజాన్ని ఇబ్బందులకు గురిచేసే కార్యక్రమాలు ఆపాలని ఆయన సూచించారు. "తెలంగాణ ప్రజల ఆస్తిని, కార్మికుల చెమటను కాపాడే బాధ్యత మాది. అబద్ధాల పునాదులపై రాజకీయాలు చేయడం మానుకోండి" అని భట్టి విక్రమార్క ప్రతిపక్షాలకు స్పష్టం చేశారు.శాసనసభకు హాజరుకాని ప్రతిపక్ష నేతపై భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్ష నేతగా నా అటెండెన్స్ రికార్డులను ఎవరైనా చూసుకోవచ్చు. నేను ఒక్క రోజు కూడా అసెంబ్లీని మిస్ కాలేదు. కానీ, ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ సభకు రాకుండా, బాధ్యత లేకుండా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. వ్యక్తుల స్థాయిని వారి పుట్టుకతో కాదు, వారు పోషించే పాత్ర, వారు చేసే పనితోనే నిర్ణయిస్తారని ఆయన ఘాటుగా సమాధానమిచ్చారు.

# నా మాటకు కట్టుబడి ఉన్నాను

- జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మంత్రి



నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను ఈ రోజు కి కూడా .. అని తెలిపారు ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అన్నట్లు బీఆర్ఎస్ తీరు ఉంద నీ తాము చేసిన అప్పులు మూడు లక్షల పదిహేడు వేల పదిహేను కోట్లు అని ఒక సారి, మూడు లక్షల 85,340 కోట్లు మాత్రమే అని మరో సారి కేటీఆర్ చెప్పాడు.. 4 లక్షల 26 వేల 99 కోట్ల అప్పు అని ఒక సారి,4 లక్షల 17 వేల 496 మాత్రమే అని మరోసారి హరీష్ రావు చెప్పాడ నీ అన్నారు హరీష్ రావు, కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నారా..నా మాటకు కట్టుబడి ఉన్నా.. రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా.. అని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు లేఖ రాస్తున్న.. రాత పూర్వకంగా సమాధానం ఇవ్వాలి.. వాట్సాప్ ,మెయిల్ , స్పీడ్ పోస్ట్ ద్వారా ఈ లేఖ ను సీల్డ్ కవర్ లో పంపుతా.. అని పేర్కొన్నారు నేను చెప్పినదానికి కట్టుబడి ఉన్నా.. మంత్రి పదవి, ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తా అని మీరు చెప్పింది అబద్ధం అయితే వాళ్ళ ఏం చేస్తారో చెప్పాలి.. రాత పూర్వకంగా చెప్పాలి.. ఏదో మాట్లాడి అసలు దానికి జవాబు చెప్పకుండా తప్పుదారి పట్టిస్తున్నార నీ తెలిపారు అప్పులు మూడు రకాలుగా ఉంటాయి.. బీఆర్ఎస్ హయాంలో అప్పులు, బకాయిలు కలిపి 8,21,651 కోట్ల అప్పులు చేశార నీ కార్పొరేషన్లు తెచ్చిన అప్పులతో మాకు సంబంధం లేదు, మేం తేలేదని చెపుతున్నార నీ అన్నారు మీరు అప్పులు తేకపోతే ప్రభుత్వ ఖజానా నుంచి ఎందుకు చెల్లించార నీ కాళేశ్వరం, పాలమూరు కోసం అప్పులు తెస్తే వాటిని రైతులతో కట్టిస్తారా..? మిషన్ భగీరథ పేరుతో తెచ్చిన అప్పులు ఎవరు కడతారు..? మంచి నీళ్లు తాగుతున్న ప్రజలతో కట్టిస్తారా..? కేసీఆర్ అసెంబ్లీ కి రావడం లేదు.. కనీసం మీడియా ను పిలిచి కేసీఆర్ మాట్లాడాల నీ 5 గంటలకు నేను ప్రెస్ క్లబ్ కు వస్తా.. అక్కడైనా చర్చకు సిద్ధం.. రుజువు చేయపోతే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తారా.. పార్టీని కేసీఆర్ రద్దు చేస్తారా.. సమాధానం తీసుకుని రావాల నీ డిమాండ్ చేశారు నేను రాజీనామాకు సిద్ధం.. అని మిస్టర్ హరీష్ రావు, కేటీఆర్.. ఆనాడు పాలమూరు పౌరుషం , చీము ,నెత్తురు ఉండబట్టే మంత్రి పదవికి రాజీనామా చేశా.. అని కుడి భుజం, ఎడమ భుజం అని చెప్పుకున్న మహబూబ్ నగర్ లో ఒక్క సీటు తేలేకపోయార నీ అన్నారు నేను రాజీనామా చేశాకే జిల్లాలో 6 సీట్లు బీఆర్ఎస్ కు వచ్చాయ నీ నా రాజీనామా ప్రభావం రాష్ట్రమంతా ఉంది..నేను మాటకు కట్టుబడి ఉండే వ్యక్తిని. అని సిగ్గుతప్పిన మాటలు మాట్లాడుకుంటు నాకు పౌరుషం లేదని అంటున్నారు.. హరీష్ రావు వస్తానని అన్నాడు కాబట్టే అమరవీరుల స్థూపం వద్దకు వస్తానని చెప్పాన నీ తెలిపారు తెలంగాణ భవన్ కు రాలేదన్న వంక చూపించి విమర్శిస్తున్నార నీ నేను అబద్ధాలు చెప్పను.. నా ఆత్మగౌరవాన్ని ప్రశ్నించలేరు.. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి నేను గతంలో రాజీనామా చేశాన నీ గుర్తు చేశారు ఉద్యోగానికి వెళ్లకుండా ఊరు వెళ్లి వ్యవసాయం చేసుకున్నాన నీ మీ లాగా అడ్డగోలుగా సంపాదించలేద నీ అడ్డగోలు మాటలు మాట్లాడి ఆరోపణలు చేస్తే కబర్దార్.. పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా, తన్నీరు పౌరుషమో చెప్పాల నీ డిమాండ్ చేశారు నేను తోకముడిచేవాన్ని కాదు.. నాకు పదవులు ముఖ్యం కాదు.. ఆత్మగౌరవం ముఖ్యం.. అని పేర్కొన్నారు నా సవాల్ కు కట్టుబడి ఉన్నా.. అని మీ పౌరుషం, రోషం, పరమితి ఏమిటో దమ్ము ధైర్యం ఉంటే చెప్పాల నీ కూట్లో రాయి తీయలేనోడు,ఏట్లో రాయి తీస్తా అన్నట్లుగా కేటీఆర్, హరీష్ రావు తీరు ఉంది.. ఎన్నికల ముందు అవుటర్ రింగ్ రోటడ్డు ను అమ్మి రైతు బంధు కింద 5,800 కోట్లు మాత్రమే చెల్లించార నీ వివరించారు

## జ్యోతిష్యం చెప్పుకుంటే బాగుటుంది



బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, రాజకీయాల కంటే జ్యోతిష్యం చెప్పుకుంటే బాగుటుంద నీ తెలిపారు వాళ్ల పార్టీలో ఏం జరుగుతుందో ఆయనకు తెలియదు కానీ, పక్క పార్టీల గురించి మాత్రం అంతా తనకు తెలిసినట్టుగానే చెబుతాడు.కాంగ్రెస్ లో ఉండి, ఎన్నికలకు ముందు నువ్వు బీజేపీలో చేరినవ నీ అన్నారు అసలు బీజేపీ నేతలకు పదవులు రాకుండా... ఢిల్లీని మేనేజ్ చేసి పదవి తెచ్చుకున్నావు.మహేశ్వర్ రెడ్డి, రాజకీయాల్లో ఊహేశ్వర్ రెడ్డి గా కనిపిస్తున్నార నీ ఏదేదో ఊహించుకుని మాట్లాడితే.... ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.అసలు మీ పార్టీలో ఏం జరుగుతుందో.... నీకే తెలియదు, మీ పార్టీలో మీ భవిష్యత్ ఏంటో నీకే తెలియద నీ అభిప్రాయం వ్యక్తం చేశారు మీ పార్టీ నేతలదే తలోదారి, ఎంపీలదో దారి, ఎమ్మెల్యేలదో దార నీ కేంద్ర మంత్రులది ఓ దారి, రాష్ట్ర నేతలదో దారి,మీ పార్టీ పరిస్థితి సక్కగా లేదు, ముందు దాన్ని సరి చేసుకో... నీ మాట మీ ఎమ్మెల్యేలు వినేతట్టు చేసుకో.... అప్పుడు పక్క వాళ్ల గురించి మాటాడ నీ పేర్కొన్నారు 8 మంది ఎమ్మెల్యేల్లో నలుగురు మీకు టచ్ లోనే లేర నీ వారు జంప్ అయితే... నీకు ఈ బీజేఎల్పీ పదవి కూడా ఉండదు.ముఖ్యమంత్రి సీటు గురించి కాదు, ముందు నీ సీటును కాపాడుకో. అని రాజా సింగ్ కు రావాల్సిన బీజేఎల్పీ పదవి నువ్వు లాక్కున్నావ నీ గుర్తు చేశారు కొత్త పాత గురించి మాట్లాడాల్సి వేస్తే, బీజేపీలో నువ్వు కొత్త నేతవే కదా.....ముందు ఆ పదవి పాత బీజేపీ నేతలకు ఇచ్చి ఇతరుల గురించి మాట్లాడ నీ చెప్పారు గురివింద సామెత మాటలు మాట్లాడితే నీ మాటలు ప్రజలు ఎవరు నమ్మరు మా పార్టీ గురించి, మా పార్టీలో ఏం జరుగుతుందో నీకు ఎలా తెలుస్తుంద నీ తెలిపారు రాజకీయాలు మానేసి, జ్యోతిషాలు చెప్పుకుంటే బాగుటుంది. బీజేపీలో ఎన్నికలకు ముందు చేరిన నీవు....అసలు బీజేపీ నేతవో, నకిలీ బీజేపీ నేతవో జనానికి తెలుస నీ అన్నారు

## ూ౫= (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) కార్యకలాపాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి +ఎవీజ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ (౫ూూ)

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వెస్ట్ మారేడ్‌పల్లి, సుమన్ కాలనీలోని పోలింగ్ స్టేషన్ నం. 81 వద్ద జరుగుతున్న ూ×= (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) కార్యకలాపాలను పరిశీలించేందుకు, జిల్లా ఎన్నికల అధికారి +ఎవీజ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ (౫ూూ) సంబంధిత జు=ూతో కలిసి క్షేత్రస్థాయి తనిఖీని చేపట్టారు.




ఈ పర్యటన సందర్భంగా, ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి, ప్రక్రియను పరిశీలించడంతో పాటు వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ూ×= ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ ప్రక్రియ క్షేత్రస్థాయిలో అమలు తీరును ణజూ సమీక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, కేటాయించిన పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అలాగే ఓటర్లకు సమర్థవంతంగా సేవలు అందించాలని జు=ూ, ూజు=ూలు, దీూ పర్యవేక్షక అధికారులు, దీూలు దీూలను ఆయన ఆదేశించారు.

# రాజమౌళికి అరుదైన గౌరవం




తెలుగు సినిమా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించిన దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి.. విశ్వ వేదికపై మరో అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఫ్రాన్స్‌లోని ప్రతిష్ఠాత్మక లూమియర్ మ్యూజియంలో తన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా అపురూప గౌరవాన్ని అందుకున్నారు. తాజాగా లూమియర్ మ్యూజియంతో పాటు 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' చిత్రాల్ని ప్రదర్శించిన స్క్రీనింగ్ రూమ్‌ని సందర్శించారు రాజమౌళి. ఈ సందర్భంగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ డైరెక్టర్ థియరీ ఫ్రేమో స్వయంగా జక్కన్నని ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత ఆయనకి ఊహించని సర్ ప్రైజ్ ఇచ్చారు. మార్టిన్ స్కోర్సెసీ, క్లింట్ ఈస్ట్‌వుడ్, క్వెంటిన్ టరంటినో లాంటి వరల్డ్ క్లాస్ లెజెండరీ డైరెక్టర్ల నేమ్ బోర్డులు ఉండే ప్రతిష్ఠాత్మక 'మ్యూర్ డే సినియాస్ట్' (ఫిల్మ్ మేకర్స్ వాల్) వద్దకు రాజమౌళిని తీసుకెళ్లారు. అక్కడ ఎర్రటి వస్త్రంతో కప్పి ఉన్న ఫలకాన్ని ఓపెన్ చేయగానే.. ప్రపంచ సినిమా దిగ్గజాల పక్కన రాజమౌళి పేరు సగర్వంగా మెరిసిపోయింది. ఈ చారిత్రక క్షణాన్ని చూసి రాజమౌళి భావోద్వేగానికి గురయ్యారు. ఇది తనకు జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకమని, ఈ గౌరవాన్ని మరువలేనని ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా ఆనందం వ్యక్తం చేశారు. సినిమాను కనిపెట్టిన లూమియర్ బ్రదర్స్ జ్ఞాపకార్థం ఫ్రాన్స్‌లోని లియాన్ నగరంలో ఈ 'లూమియర్ మ్యూజియం'ను ఏర్పాటు చేశారు. సినిమా చరిత్రకి ఇదొక పవిత్రమైన స్థలం లాంటిది. ఇప్పుడు అలాంటి చోట హాలీవుడ్ క్లాసిక్ లెజెండ్స్ పేర్లు ఉన్న గోడపైనే మన రాజమౌళి పేరు కూడా శాశ్వతంగా నిలిచిపోవడాన్ని భారతీయ చలనచిత్ర పరిశ్రమకు ఒక గర్వకారణమైన క్షణంగా అంతా అభివర్ణిస్తున్నారు.

## ఆ వండర్ పాత్రే నా కల!

లార్జ్ స్కేల్ ఇండియన్ సూపర్ హీరో చిత్రంలో వండర్ ఉమెన్ పాత్ర పోషించాలనేది తన చిరకాల కల అంటోంది అందాల తార తాప్సి. విభిన్నమైన జానర్లలో కొత్తదనం నిండిన కథలతో ప్రేక్షకుల్ని పలకరించే ఆమె.. త్వరలోనే 'గాంధారి' చిత్రంతో ఓటీటీ వేదికగా యాక్షన్ సన్నివేశాలతో అలరించేందుకు సిద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "హాలీవుడ్ 'అవెంజర్స్' లాంటి భారీ స్థాయి భారతీయ చిత్రంలో భాగం కావాలని ఎప్పట్నుంచో కలలు కంటున్నాను. అందులో వండర్ వుమెన్ భారతీయ వెర్షన్‌ను పోషించాలనేది నా దీర్ఘకాలిక కల. భారతీయ శైలి సూపర్ హీరో పాత్రను పోషించాలని ఎప్పట్నుంచో కోరుకుంటున్నాను. ఎప్పటికైనా సరే! ఎవరైనా అలాంటి సినిమా తీస్తారని ఆశిస్తున్నా. కానీ ఆ సినిమాల కోసం వారి వద్ద ఉన్న సాంకేతికత, బడ్జెట్‌లు మనం ఊహించలేనివ"ని చెప్పుకొచ్చింది.



# నేషనల్ అవార్డులు.. ఈసారి 'హీరో' ఎవరవుతారో..?



జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటనకు మరికొద్ది గంటలే మిగిలి ఉండటంతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈసారి ఉత్తమ నటుడు విభాగంలో పోటీ మరింత ఉత్కంఠభరితంగా ఉంది. విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించిన ఐదుగురు నటుల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వారిలో తెలుగు నుంచి అల్లు అర్జున్ ఉండగా.. ఈ రేసులో (72nd National Film Awards) సీనియర్ హీరో మమ్ముట్టి కూడా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు మరో ముగ్గురి పేర్లు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి.

**'భ్రమయుగం'తో మమ్ముట్టి..**

నటనకు చిరునామాగా నిలిచే మమ్ముట్టి భ్రమయుగంలో తన అనుభవాన్ని మరోసారి తెరపై ఆవిష్కరించారు. మిస్టరీ, భయానక అంశాల మధ్య ఆయన పాత్రను తీర్చిదిద్దిన తీరు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. జాతీయ అవార్డుల జ్యూరీని మెప్పించే స్థాయి ప్రదర్శనగా సినీ వర్గాలు భావిస్తున్నాయి.

**మరోసారి రేసులో అల్లు అర్జున్..**

పుష్ప సినిమాతో గత ఏడాది నేషనల్ అవార్డును అందుకున్న అల్లు అర్జున్ మరోసారి దాని సీక్వెల్‌తో ఈ రేసులో ఉంటారని అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. 'పుష్ప: ది రూల్' లో తన నట విశ్వరూపాన్ని చూపించారు. దేశవ్యాప్తంగా ఈ పాత్రకు వచ్చిన ఆదరణ, ఆయన నటనకు దక్కిన ప్రశంసలు జాతీయ అవార్డు రేసులో బలమైన పోటీదారుగా నిలిపాయి.

**విక్రమ్ 'తంగలాన్'..**

పాత్ర కోసం తనను తాను పూర్తిగా మార్చుకునే హీరో విక్రమ్ తంగలాన్ కోసం కూడా గుర్తుపట్టలేనంతగా మారారు. శారీరకంగా, మానసికంగా పాత్రలో ఒదిగిపోయిన ఆయన నటన చిత్రానికి ప్రధాన బలంగా నిలిచింది. ఈసారి జాతీయ అవార్డుల పోటీలో ఆయన పేరు కూడా బలంగానే వినిపిస్తోంది.

**'మంజుమ్మల్ బాయ్స్' సౌబిన్ షాహిర్..**

2024లో టాక్ ఆఫ్‌ది ఇండస్ట్రీగా నిలిచింది 'మంజుమ్మల్ బాయ్స్'. స్నేహం నేపథ్యంలో సాగిన ఈ చిత్రంలో సౌబిన్ షాహిర్ తన నటనతో ఆకట్టుకున్నారు. ఇతర పాత్రలకూ ప్రాధాన్యం ఉన్న చిత్రంలోనూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ చిత్రంతో ఆయన కూడా రేసులో నిలిచే అవకాశం ఉంది.

**'కిష్కింద కాండం'.. ఆసిఫ్ అలీ**

మలయాళ చిత్రసీమలో వైవిధ్యమైన పాత్రలతో గుర్తింపు పొందిన ఆసిఫ్ అలీ కిష్కింధా కాండంలో గొప్ప నటనతో ఆకట్టుకున్నారు. పాత్రలోని అంతర్మథనాన్ని ఎంతో సహజంగా ఆవిష్కరించిన ఆయన విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. దీంతో నేషనల్ అవార్డుల రేసులో ఆసిఫ్ కూడా పోటీలోకి వచ్చారు. మొత్తంగా ఈసారి ఉత్తమ నటుడు విభాగంలో పోటీ అత్యంత ఆసక్తికరంగా మారింది. ఈ ఐదుగురిలో జాతీయ అవార్డు ఎవరిని వరిస్తుందన్నది మరికొద్ది గంటల్లో తేలనుంది.

# 'నాగబంధం'.. యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ ఎలా ఉంది?

'పెదకాపు' చిత్రంతో ప్రేక్షకులను అలరించిన విరాట్ కర్ణ కథానాయకుడిగా రూపొందిన పాన్ ఇండియా మూవీ 'నాగబంధం'. ప్రచార చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించి.. అంచనాలను పెంచింది. పురాతన రహస్యాలు, నాగబంధం సంప్రదాయంతో ముడిపడిన ఈ కథను ఒక విజువల్ వండర్‌గా తీర్చిదిద్దినట్లు కనిపించింది. మరి అభిషేక్ నామా టేకింగ్ ఎలా ఉంది? ఎలాంటి థ్రిల్ పంచింది?




**కథేంటంటే..**

Nagabandham story॥ 1960 దశకంలో సాగే కథ ఇది. పురావస్తు శాస్త్రవేత్త ప్రభాకర్ (జగపతిబాబు)తోపాటుగా పరిశోధనలు చేసే ఇద్దరు స్కాలర్లు అబ్దాలీ (రిషబ్ సాహ్నీ) , టెస్లా కలిసి హిమాలయాల్లో నాగబంధం విముక్తికి సంబంధించిన ఓ రహస్య పుస్తకాన్ని కనుక్కుంటారు. ఆ ఇద్దరిలో టెస్లా ఆ పుస్తకాన్ని ప్రభుత్వానికి అందజేయడానికి ప్రయత్నిస్తే, అబ్దాలీ మాత్రం తన స్వార్థం కోసం తనే సొంతం చేసుకోవాలనుకుంటాడు. నాగబంధం విముక్తిలో శ్రీ రంగనాథ స్వామి నాభిపై అలంకరించిన బ్రహ్మకమలం కీలకమని తెలుసుకుంటాడు అబ్దాలీ. దాన్ని చేజిక్కించుకుని, కాలవృక్షం బంధనంలో ఉన్న భైరాగి (గరుడ రామ్)తో కలిసి బ్రహ్మాండాన్ని శాసించాలనేది అబ్దాలీ ప్లాన్. ఆ ప్రయత్నంలో భాగంగా ఎన్నో అరాచకాలకు పాల్పడతారు. ఓ గూడెంలో జీవనం సాగిస్తున్న రుద్ర (విరాట్‌కర్ణ) కుటుంబం మొత్తాన్నీ అంతం చేస్తారు. మరి ఆ రాక్షసులు బ్రహ్మకమలాన్ని చేజిక్కించుకున్నారా? అసలు రుద్ర కుటుంబం వరకూ వాళ్లు ఎందుకు రావల్సి వచ్చింది? అధర్మం మితిమీరినప్పుడు ధర్మరక్షణ కోసం రుద్ర ఏం చేశాడు? 17వ శతాబ్దంలోని నాగసాధువు శివకీ, రుద్రకీ మధ్య సంబంధం ఏమిటి? రుద్ర జీవితంలోకి వచ్చిన పార్వతి (నభా నటేశ్) ఎవరు? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

# హృతిక్ - సుసానే విడాకులు.. రూ.400 కోట్ల భరణంపై స్పందించిన ఫరా ఖాన్



హృతిక్ రోషన్, సుసానే ఖాన్ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. విడాకుల తర్వాత సుసానే రూ.400 కోట్ల భరణం డిమాండ్ చేశారనే వార్తలు వైరల్ అయ్యాయి. వాటిపై ఆమె సోదరి ఫరాఖాన్ తాజాగా స్పందించారు. ఈ విడాకులు ఇరువర్గాల అంగీకారంతోనే జరిగాయని.. ఇప్పటికీ రెండు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. "హృతిక్ –సుసానే విడాకులపై సోషల్ మీడియాలో, బయటా పెద్ద రచ్చ జరిగింది. వారి వ్యక్తిగత జీవితంపై చాలా మంది రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కానీ, వారిద్దరూ ఆ క్లిష్ట పరిస్థితిని ఎంతో గౌరవప్రదంగా, హుందాగా ఎదుర్కొన్నారు. ఇక.. సుసానే రూ.400 కోట్ల భరణం తీసుకున్నారన్న వార్తల్లో నిజం లేదు. భరణం తీసుకుని ఆమె మరింత ధనవంతురాలయ్యారని కామెంట్స్ చేస్తున్నారు. అవి చూసి నా మనసు ఎంతో బాధపడుతోంది. ఆ వార్తలు పచ్చి అబద్ధం" అని స్పష్టం చేశారు. దీంతో ఈ వార్తలకు బ్రేక్ పడింది. హృతిక్ రోషన్, సుసానే ఖాన్ డిసెంబర్ 2014లో అధికారికంగా విడాకులు తీసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు (రెహాన్, హ్రిదాన్) ఉన్నారు. విడాకులు తీసుకున్నప్పటికీ.. తాము మంచి స్నేహితులుగా ఉంటూ తమ పిల్లల బాధ్యతలను చూసుకుంటున్నట్లు హృతిక్ తెలిపారు.

# కంగ్రాట్స్ సమంత..: విషెస్ చెప్పిన అఖిల్



అక్కినేని అఖిల్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'లెనిన్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. జులై 10న ఇది విడుదల కానుంది. ఈ చిత్రం ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన (Akkineni Akhil) రీసెంట్ ఇండస్ట్రీ హిట్ 'మా ఇంటి బంగారం' గురించి మాట్లాడారు. సినిమా చాలా కొత్త కాన్సెప్ట్‌తో వచ్చిందన్నారు. "లెనిన్ ప్రమోషన్స్‌లో ఉండడంతో నేను ఇంకా మా ఇంటి బంగారం చూడలేదు. కానీ, ఆ చిత్ర ట్రైలర్ చూశాను. చాలా నచ్చింది. ఆ సినిమా వైబ్ అద్భుతంగా ఉంది. ఇది కచ్చితంగా హిట్ అవుతుందని అనిపించింది. చిత్రం చాలా సహజంగా అనిపించింది. మంచి ఇంటికి కోడలిగా వెళ్లి.. వాళ్లందరితో బంగారం అనిపించుకోవాలనే అంశంతో పాటు, పవర్‌ఫుల్ యాక్షన్ చూపించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ముఖ్యంగా ఒక మహిళా పాత్రతో ఆ స్థాయి యాక్షన్ సీన్స్ చేయించడం నిజంగా అద్భుతం. సమంత (Samantha) చాలా బాగా నటించారు. కంగ్రాట్స్ సామ్" అంటూ సమంతతో పాటు చిత్రబృందానికి కూడా అఖిల్ విషెస్ చెప్పారు.

## పలు వార్డులలో జరిగిన "సర్" ప్రోగ్రాం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 3:**
మాచర్ల పట్టణం లోని పలు వార్డు లలో శుక్రవారం "సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ వెరిఫికేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ ప్రోగ్రాం లో బిఎల్వో - బిఎల్‌ఏ లతో పాటు క్లస్టర్-3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీను, 75వ బూత్ ఇన్చార్జ్ బండ్ల బ్రహ్మం, 91వ బూత్ ఇంఛార్జ్ తిరుమలకొండ జమ్మలయ్య,92వ బూత్ ఇంఛార్జ్ తమ్మిశెట్టి ఏడుకొండలు, 93వ బూత్ ఇంఛార్జ్ జరుగుమల్లి చెన్న తదితరులు కలిసి పాల్గొన్నారు.

## ప్రజలు తమ ఓట్లను పునరుద్ధరించుకోవాలి.
## దొంగ ఓట్లు నమోదు కాకుండా తమ వంతు కృషి చేయాలి.



**జనసముద్రం న్యూస్ జూలై 03 బ్యూరోచీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**
ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం రంగనాయకుల గుట్ట ప్రాంతంలో137 హోలింగ్ బూత్ పరిధిలోbl0 విజయలక్ష్మి ప్రతి ఇంటికి తిరుగుతూ తమ వద్ద ఉన్న ఓటర్ ఫార్మ్ స్ఆ ఇంట్లో ఉన్న వారి వివరములతో ఫిలప్ చేయించిన ఫార్మ్స్ పై ఓటర్స్ సంతకాలు తీసుకొని, తాను సంతకం చేసిన రిసీ ప్ట్(రసీదు)ను బి ఎల్ ఓ విజయలక్ష్మి ఇంటి నెంబర్3.1.88 నివాసంలో ఉంటున్న ఓటర్స్.రామావఝులరవికుమార్ లక్ష్మి దంపతులకు అందిస్తున్న చిత్రం. ప్రజలుఅందరూ ఓటర్ ఫామ్స్ పూర్తిచేసి తమ ఓట్లను పునరుద్ధరించుకోవాలని, దొంగ ఓట్లు నమోదు కాకుండా త మ వంతు ప్రయత్నం చేయాలని రవికుమార్ కోరారు.

## రాయంకుల వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జూలై 3;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో మాజీ సర్పంచ్ రాయంకుల పెద్ద నాసరయ్య కుమారుడు రాయంకుల వెంకట్రావు నూతన గృహప్రవేశం కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, దుగ్గెంపూడి జానకి రామయ్య, కుర్రి శివారెడ్డి, మాజీ సర్పంచ్ రాయంకుల పెద్ద నాసరయ్య, నాదెండ్ల బ్రహ్మయ్య, కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య, టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు, రాయంకుల వెంకట్రావు, రాయంకుల శేషయ్య, నలబోతుల రామయ్య, రాయంకుల వీర వెంకట వర ప్రసాద్, రాయంకుల కిరణ్, కామినేని చిన్న సైదయ్య, నలబోతుల రవి, రాయంకుల కృష్ణ, నక్కా శ్రీనివాసరావు, నక్కా మణి, మాదరబోయిన తిరుపతయ్య, బాలబోయిన నారయ్య (మాజీ సర్పంచ్ అభ్యర్థి) పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## డ్రైవర్ రమణయ్య సేవలు అభినందనీయం : డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



**నెల్లూరు, జూలై 3 :**
జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన వేముల రమణయ్య సేవలు అభినందనీయమని డిప్యూటీ డైరెక్టర్ పి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సాయంత్రం నెల్లూరులోని డిఐపిఆర్‌వో కార్యాలయంలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన రమణయ్యకు ఆత్మీయ అభినందన సభ ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా డిఐపిఆర్‌వో కార్యాలయ అధికారులు, సిబ్బంది రమణయ్య పనితీరును ప్రశంసించారు. డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలపాటు డ్రైవర్ గా రమణయ్య అంకితభావం, నిజాయితీతో పనిచేశారని కొనియాడారు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఆఫీస్ వాహనాన్ని సొంత వాహనంగా చూసుకున్నారని, తోటి సిబ్బంది అందరితో ఆప్యాయంగా మెలిగారని రమణయ్య సేవలను ప్రశంసించారు. అనంతరం రమణయ్య దంపతులను డిడి వేణుగోపాల్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్‌వో రవికుమార్, ఏవి ఎస్ శివరాం ప్రసాద్, పిఆర్‌వో వినోద్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ షేక్ నాయబ్, జూనియర్ అకౌంటెంట్ భవాని, రికార్డు అసిస్టెంట్ శోభన్ బాబు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సు బీభత్సం ఇద్దరు యువకులు దుర్మరణం




**నెల్లూరు, జులై 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
కోట మండలం చంద్ర శేఖర్ పురం వద్ద గోర రోడ్డు ప్రమాదం జరిగింది. గాయత్రి మెరైన్ కంపెనీ బస్సు బీభత్సంకారణం గా ఇద్దరు యువ కులు మృతి చెందారు. డ్రైవర్ మద్యం మత్తు ప్రమాదని కారణమని తెలుస్తుంది. వివరాలు లోని వెళ్లి తే ఆటో బైక్ ను బస్సు ఢీ కొట్టి దుకాణాలు వైపు దూసుక వెళ్లిబైక్ ను సుమారు 50 మీటర్లు దూరం వరకు ఆ మృత దేహాలను ఈడ్చు వెళ్లి న బస్సు. మృతి చెందిన వారు కోట మండలంకేశవరం గ్రామానికి చెందన శివ. (22) మరో యువకుడు కోట మండలం వంజీ వాక గ్రామానికి చెందన శ్రీ నాద్ (21) గుర్తించి నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదం లో ఐదుగురు పైగా గాయ పడ్డారు. వారిని ప్రభుత్వం హాస్పిటల్ లకు తరలించి వై ద్యసేవలుఅందిస్తున్నారు. ఘటనస్థలానికి చేరుకున్న కోట పోలీస్ లు మృత దేహాలను పోస్ట్ మార్ట్ నికి తరలించి కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ఆహా... ఏమి రుచి! ఒక్కసారి తింటే మైమరిచిపోతారు
## అరకు ఏజెన్సీ పనసపండు ప్రత్యేకత

**అనంతగిరి: జనసముద్రం న్యూస్ జులై 4**
ప్రకృతి అందాలకు నిలయమైన అరకుఅనంతగిరి ఏజెన్సీ ప్రాంతం ప్రకృతి ప్రసాదించిన ఎన్నో అరుదైన పండ్లకు ప్రసిద్ధి. వాటిలో ముఖ్యంగా ఈ సీజన్‌లో అందరినీ ఆకర్షించేది తియ్యటి పనసపండు. "ఆహా... ఏమి రుచి!" అని ఒక్కసారి తిన్నవారంతా మళ్లీ మళ్లీ గుర్తు చేసుకునేంత అద్భుతమైన రుచిని ఈ పనసపండు అందిస్తుంది.
ఏజెన్సీ ప్రాంతంలోని కొండలు, అడవుల మధ్య సహజసిద్ధంగా పెరిగే పనస చెట్లకు ఎలాంటి రసాయన ఎరువులు అవసరం ఉండవు. ప్రకృతి ఒడిలో పెరిగిన ఈ పనసపండ్లు సహజ తీపితో పాటు ప్రత్యేకమైన సువాసనను కలిగి ఉంటాయి. అందుకే ఈ ప్రాంత పనసపండ్లకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వేసవి కాలంలో స్థానిక గిరిజన రైతులు ఈ పండ్లను మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయిస్తారు. పర్యాటకులు కూడా వీటిని ఎంతో



ఆసక్తిగా కొనుగోలు చేసి రుచి చూస్తుంటారు.
పనసపండు కేవలం తీపి పండు మాత్రమే కాదు. లేత పనసకాయతో చేసే కూరలు ఎంతో రుచికరంగా ఉంటాయి. పచ్చి పనసకాయను నిప్పులపై కాల్చి తింటే వచ్చే రుచి మరింత ప్రత్యేకం. అలాగే పనసకాయతో పులుసు, వేపుడు, కూరలు వంటి ఎన్నో రకాల వంటకాలు తయారు చేస్తారు. గిరిజన కుటుంబాల్లో ఇవి సంప్రదాయ ఆహారంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉన్నాయి.
అలాగే పనసపండులోని పిక్కలు (గింజలు) కూడా ఎంతో రుచికరమైనవి. వాటిని కాల్చి లేదా ఉడకబెట్టి తింటే అద్భుతమైన రుచి ఉంటుంది. పిక్కలతో కూరలు, వేపుడు, పప్పు వంటి వంటకాలు కూడా చేస్తారు. ఇవి రుచికరంగా ఉండటమే కాకుండా పోషక విలువలు కూడా అధికంగా కలిగి ఉంటాయి. అరకు, అనంతగిరి ప్రాంతాలను సందర్శించే ప్రతి ఒక్కరూ ఈ సీజన్‌లో లభించే పనసపండును తప్పకుండారుచిచూడాలనిస్థానికులు సూచిస్తున్నారు.
ప్రకృతి ప్రసాదించిన ఈ అమూల్యమైన వరం రుచిలోనే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. అందుకే "ఆహా... ఏమి రుచి!" అనే మాట ఈ పనసపండుకు సరిగ్గా సరిపోతుంది.

## ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి జిల్లా కలెక్టర్ అంకిత్
## కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జనసముద్రం న్యూస్ జులై:03**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**
ఉబ్బనపల్లి ప్రసాద్ కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగానే శుక్రవారం ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు తనిఖీలో భాగంగా ఈవీఎంలు వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు రికార్డింగ్ వ్యవస్థను తనిఖీ




చేశారు గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని అధికారులకు భద్రతా సిబ్బందికి సూచించారు




అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు
ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్ ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు


## శ్రీ పశుపతినాథ్ దేవస్థానం భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**- అడిషనల్ కలెక్టర్ ఎన్ రవికి ఆలయ కమిటీ, గ్రామస్తుల వినతి**
**- ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లోపం: హెచ్చరిక బోర్డులోని అక్షరాలు మయం**

**ఎల్కతుర్తి జులై 03,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన శ్రీ పశుపతినాథ్ దేవస్థానం పరిధిలోని ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అడిషనల్ కలెక్టర్ రవికుమార్‌కు వినతిపత్రం అందించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం శ్రీ పశుపతినాథ్ దేవస్థానానికి 1.25 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించి సమాచారం ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ భూమికి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులు ఆలయ ప్రాంగణానికి వచ్చి పరిశీలనలు చేసినా, భూమి పరిరక్షణకుఅవసరమైన చర్యలు తీసుకోకపోవడంతో సమస్య మరింత తీవ్రమైందని తెలిపారు.దీని ఫలితంగా దేవాలయ భూమిలో ఇప్పటికే వెటర్నరీ హాస్పిటల్, వాటర్ ప్లాంట్, వాటర్ ట్యాంక్, అంగన్వాడి కేంద్రం సహా పలు ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలుచేపట్టినట్లుఎంక్వయిరీలోగుర్తించినప్పటికీ, సంబంధిత శాఖలు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కమిటీ సభ్యులు ఆరోపించారు.ఆలయానికి చెందిన భూమి క్రమంగా ఆక్రమణలకు గురవుతూ, మిగిలిన భూమి కూడా అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.







ఈ నేపథ్యంలో వల్లభాపూర్ గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందించి, భూమి పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.దీని ఫలితంగా దేవాలయ భూమిలో ఇప్పటికే వెటర్నరీ హాస్పిటల్, వాటర్ ప్లాంట్, వాటర్ ట్యాంక్, అంగన్వాడి కేంద్రం సహా పలు ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలు చేపట్టినట్లు ఎంక్వయిరీలో గుర్తించినప్పటికీ, సంబంధిత శాఖలు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కమిటీ సభ్యులు ఆరోపించారు.ఆలయానికి చెందిన భూమి క్రమంగా ఆక్రమణలకు గురవుతూ, మిగిలిన భూమి కూడా అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ నేపథ్యంలో వల్లభాపూర్ గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కలిసి అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించి, భూమి పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏవో, ఇన్స్పెక్టర్ మూడు సంవత్సరాల క్రితం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం ఆ బోర్డులోని అక్షరాలు స్పష్టంగా కనిపించకపోవడంతో దేవాలయానికి ఎంత భూమి ఉందనే సమాచారం ప్రజలకు తెలియకుండా పోయిందని కమిటీ సభ్యులు, గ్రామస్తులు వాపోయారు. సంబంధిత ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.వెంటనే హెచ్చరిక బోర్డును మరమ్మతు చేసి, ఆలయ భూములకు శాశ్వత హద్దులు ఏర్పాటు చేసి, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వారు అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## దేవతల రాజధాని అమరావతి పై 'మావిగన్ మారీచుడి' కుట్ర..!

**రాష్ట్రాభివృద్ధికి సైకో మూకలే అవరోధం..!**
**-ఎమ్మెల్యే జూలకంటి ధ్వజం..**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల, జులై 3;**
దేవతల రాజధానిపై మావిగన్ మారీచుడైన జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పిట్టలదొర మాదిరిగా జగన్ పూటకోక రాజధాని పేరు వెల్లడిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి దాష్టికాలకు గుంటలు పడి రోడ్లు, రాజధాని లేని రాష్ట్రం, అప్పుల ఊబిలో ఆర్థిక పరిస్థితి వంటివి నిదర్శనంగా నిలిస్తే.., 18 గంటలు శ్రమిస్తూ



రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కొవ్వొత్తి మాదిరిగా కరుగుతూ శ్రమిస్తున్నారని చెప్పారు. ఒక్క ఛాన్స్ అని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే.., ఓటు విలువతెలిసినచంద్రబాబు ఏపిని పునర్నిర్మిస్తున్నారని వెల్లడించారు. మాచర్ల నియోజకవర్గంలో 20 ఏళ్లుగా మచ్చుకైనా కనిపించని అభివృద్ధి.., రెండేళ్లలో పరుగులు పెడుతోందని పునరుద్ఘాటించారు. జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ నూతన జలకళ సంతరించుకుంటున్నాయన్నారు. ఐదేళ్ల బుగ్గవాగు ప్రాజెక్ట్ నిర్వాహణను వైసీపీ గాలికొదిలేసిందన్నారు. రూ. 1 కోటి 28 లక్షలతో బుగ్గవాగు ప్రాజెక్ట్ కు నూతనంగా నాలుగు గేట్లను అమర్చి, సాగునీటిని సంరక్షిస్తున్నామని చెప్పారు.
ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, నాయకులు గొంటు సుమంత్ రెడ్డి, మున్నా ప్రభురాజు, శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, మందలపు హనిమిరెడ్డి, రామకృష్ణ,తాడేపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,జూలై 04,2026

# ప్రజా సమస్యల పరిష్కారం అధికారులదే బాధ్యత..

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల, జులై 3;**
ప్రజా సమస్యల పరిష్కార బాధ్యత అధికారులదేనని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి 55 అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి, పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి.., తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.., ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారంలో ప్రతి శుక్రవారం నియోజకవర్గ పరిధిలో మండలాలు వారీగా ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజా సమస్యలను నేరుగా వింటూ.., వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మండల పరిధిలో ఇప్పటి వరకు ప్రజల నుంచి 540 సమస్యల అర్జీలు రాగా.., వేర్వేరు కారణాలతో ఒక 50 అర్జీలు పెండింగ్ లో ఉండగా.., 490 సమస్యలు పరిష్కారమయ్యాయని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.దీప్తి, ఎంపీడీవో స్వరూపా రాణి, టీడీపీ మండల అధ్యక్షుడు చప్పారపు అబ్బిరెడ్డి, నాయకులు గొంటు సుమంత్ రెడ్డి, మున్నా ప్రభురాజు, శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, మందలపు హనిమిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు వేడుకోలు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై03**
చింతలపూడిలో స్థానిక బట్టు వారి గూడెం ( ఎస్సీ కాలనీ) దగ్గరలో గల వైఎస్ఆర్ కాలనీ ప్రజలు అత్యంత దుర్భర జీవితాన్ని జీవిస్తున్నామని కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ఎలా బ్రతకాలని, విద్యుత్ స్తంభాలను రోడ్డు మధ్యలో వేయడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, సరైన రోడ్లు, కల్వర్టులు , డ్రైనేజీలు లేవని, ఎన్ని సంవత్సరాలు గడుస్తున్నా కనీసం గ్రావెల్ రోడ్డు కూడా పోయడం లేదని వర్షం పడితే కాలనీ ప్రజలు బయటకు అడుగు పెట్టలేకపోతున్నామని, కాలనీ అంతా చెరువును తలపిస్తున్నాయని బట్టువారి గూడెం మెయిన్ రోడ్డు చాలా అధ్వానంగా ఉందని కాలనీలోని రోడ్లు నడవడానికి కూడా వీలు లేకుండా ఉంటుందని సిమెంటు గొట్టాలను వేయించాలని, అధికారులు వెంటనే స్పందించి కాలనీకి కనీస సౌకర్యాలు కల్పించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# సమన్వయంతో 'సర్' ప్రోగ్రాం ను వేగవంతంగా పూర్తి చేయాలి..!

## –ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి దిశానిర్దేశం..!




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల, జులై 3;**
బీఎల్ఓ, బీఎల్ఏల సమన్వయంతో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ సర్ ను వేగవంతం చేయాలని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి అధికారులను, కూటమి పార్టీల నాయకులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి కూటమి పార్టీల నాయకులు, అధికారులతో విడివిడిగా సమావేశం అయ్యారు. మండల పరిధిలో సర్ ప్రక్రియ సాగుతున్న విధానంపై ఆరా తీశారు. ప్రోగ్రాం పై పలు సూచనలు చేశారు. పరాశక్తి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నాన్ లోకల్స్, లోకల్స్ ను విచారించి, మార్పులు చేర్పులు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.దీప్తి, ఎంపీడీవో స్వరూపా రాణి, చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, మున్నా ప్రభురాజు, రామకృష్ణా, తాడేపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల విద్యకు బీసీ గురుకులాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి..!



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, పల్నాడు జిల్లా, జూలై 3;**
బాలికల విద్యకు బీసీ గురుకులాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక తరగతి గదులను శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల నందు ఉన్న మైనర్ రిపేర్లును, మౌలిక వసతులను పర్యవేక్షించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. పది ఎకరాల్లో పక్కా భవనాల్లో పాఠశాలను నిర్మించే వరకు ప్రాథమికంగా 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రారంభమయ్యే పాఠశాల నందు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి శ్రీనివాసులు, పల్నాడు జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ పరమేశ్వరరావు, ఎంఈవోలు అల్లి సురేష్ ,పూర్ణచంద్రరావు, హెచ్ఎం కిషోర్, ఎంపీపీ సంజీవ్ రెడ్డి, టీడీపీ నాయకులు జూలకంటి చిరంజీవిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, బోయ వెంకటరామిరెడ్డి, శశిధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ.8.52 లక్షల విరాళాం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి దాతల నుంచి విశేష స్పందన లభిస్తోంది. స్వామి వారి నిత్యాన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగేందుకు తోడ్పాటునందిస్తూ, శుక్రవారం ముగ్గురు భక్తులు ద్వారా రూ. 8,52,222/- విరాళం సమకూరింది. తణుకు కు చెందిన నడిపూడి కాశీ విశ్వేశ్వర సత్య హరిచంద్ర వీర వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- మరొక దంపతులు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల కి చెందిన కొఠారి సురేష్ కుటుంబ సభ్యులు రూ. 6,52,222/-మరొక దంపతులు చేర్వవ్ శివరామకృష్ణ శాస్త్రి 1,00,000/-విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు ,సూపర్నెంట్ ఐవి రామారావు, ప్రధాన అర్చకులు పి వి ఎస్ ఎస్ ఆర్ జె ఆచార్యులు, కోటగిరి కిషోర్ దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# రామతీర్థం శ్రీ రామలింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

- జులై 6 నుంచి 14 వరకు ఉత్సవాలు
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా వసతులు కల్పించాలి
- సముద్ర తీర ప్రాంతం కావడంతో కట్టుదిట్టమైన బందోబస్తు అవసరం
- కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**నెల్లూరు, జులై 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరు జిల్లా విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలను
భక్తిశ్రద్ధలతో, వైభవంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నెల్లూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా కోవూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తూ, సామాన్యులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో జొన్నవాడ శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయం, చాముండేశ్వరి అమ్మవారి ఆలయం, రామతీర్థం శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం వంటి విశిష్టమైన దేవాలయాలు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు.
బ్రహ్మోత్సవాలు జులై 6న శేషవాహన సేవతో ప్రారంభమవుతాయని, అనంతరం 7న చిలుక వాహనం, 8న హంస వాహనం, 9న పులివాహనం, 10న రావణ సేవ, 11న నంది సేవ, 12న రథోత్సవం,13న కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.
14వ తేదీన తీర్థవారి (సముద్రస్నానం),
రాత్రితెప్పోత్సవంతోబ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వెల్లడించారు.
ఉత్సవాల నిర్వహణలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుగానే సమన్వయంతో ప్రణాళికలు రూపొందించి, శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతం కావడంతో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు శాఖకు ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక దర్శనాల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు దేవస్థానంలో నిరంతర తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఉత్సవాల సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, విద్యుత్ తీగలు లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సిబ్బందిని ఎల్లప్పుడూ ఆలయ పరిసరాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.
అన్ని శాఖల అధికారులు, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశించారు.
ఈ సమావేశంలో మండల అధ్యక్షులు హరి రెడ్డి, నాయకులు బెజవాడ వంశీరెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, ఆవుల వాసు, ఆలయ ఛైర్మన్ అత్తిరాల సురేష్ కృష్ణ, కమిటీ సభ్యులు తాతా రమేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఎల్ వో లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

- ఓటరు జాబితా తయారీ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల






**నెల్లూరు, జూలై 3: జనసముద్రం జిల్లా ప్రతినిధి**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో పాల్గొంటున్న బూత్ లెవెల్ ఆఫీసర్లు అందరూ అప్రముత్తంగా విధులు నిర్వహించాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హెచ్చరించారు.
శుక్రవారం నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు వెంగళరావు నగర్ ప్రాంతంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఓటర్ల వివరాల ధృవీకరణ, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని బి ఎల్ వో లు లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇంటింటి సర్వేలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సమాచారం కోసం ఫోన్ చేసిన ఓటర్లందరకు సమాచారం అందించాలని బి ఎల్ వో లకు సూచించారు.
ఓటర్ల నుండి అందుతున్న దరఖాస్తులను సకాలంలో పరిశీలించి, నిర్దేశిత విధానాల ప్రకారం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు.
కలెక్టర్ వెంట ఆర్డిఓ అనూష, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ ప్రత్యేక డ్రైవ్ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

## సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 3:-**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయడంపై మదనపల్లె సబ్ కలెక్టర్ శ్రీమతి చల్లా కల్యాణి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి మాట్లాడుతూ, రేపు మరియు ఎల్లుండి మదనపల్లె నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలు నింపించడం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం చేపడతామని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. SIR ప్రక్రియను గడువులోగా విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థలు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు. ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు జింకా చలపతి, వి.ఎస్. రెడ్డి మాట్లాడుతూ, అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పారదర్శకంగా సర్ ప్రక్రియను నిర్వహించాలని, ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు పార్టీ తరపున పూర్తి స్థాయిలో సహకరిస్తామని, క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న సమస్యలను గురించి సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం డిజిటైజేషన్ 60% చేయాల్సి ఉన్నందున స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గడువును జూలై 31 వరకు పొడిగించాలని వి ఎస్ రెడ్డి మరియు జింకా చలపతి కోరారు.
ఈ కార్యక్రమం లో పట్టణ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్. నవాజ్ ఆలీ ఖాన్ కూడా పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన

## ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
దేవరపల్లి కరుటూరు ఫంక్షన్ హాల్‌లో రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ముళ్ళపూడి దొరాజి కుమారుడు కిరణ్ మరియు స్వాతిల నిశ్చితార్థ వేడుక శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు.
వారితో పాటు రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని, కాబోయే నూతన వధూవరులు కిరణ్, స్వాతిలను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కరుటూరు ధనుంజయ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిసరాలు అతిథుల రాకతో సందడిగా మారాయి.

# విశాఖ స్టీల్ ప్లాంట్ లో మరణించిన ఒక్కో కార్మికునికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 3:**
ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ లో ప్రమాదం జరిగి చనిపోయిన క్షతగాత్రులకు 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని శుక్రవారం ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కార్మిక సంఘాల పిలుపు మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేట లోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షతన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్లో ఇటీవల ప్రమాదం జరిగి పదిమంది కార్మికులు చనిపోవడం జరిగిందని, అదేవిధంగా కొంతమంది క్షతగాత్రులు అవ్వడం జరిగిందని ప్రమాదాలను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేయాలని కార్మిక వర్గాన్ని రోడ్డుపాలు చేయాలని చూస్తున్నాయని, విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల సెంటిమెంటుతో ఆడుకుంటుందని వారన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం వద్ద విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు సంఘీభావంగా ధర్నా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా చనిపోయిన ప్రతి కార్మికుడికి కోటి రూపాయలు ఇవ్వాలని క్షతగాత్రులకు 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లానాయకులు డి.శివ కుమారి ఎస్కే శిలారు రబ్బాని, జానీ, వీరకుమార్ బోసు, విజయలక్ష్మి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. సత్యనారాయణ రాజు, సిహెచ్.రామకోటేశ్వరావు ఏఐటీయూసీ జిల్లా నాయకులు గల్లా రామకోటేశ్వరావు, జక్రం డేవిడ్ అబ్రహాం, నాయకులు ఎస్కే చిన్న జాను సైదా, బ్రహ్మయ్య, నాగేశ్వరావు,సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 45 మందికి వైద్య పరీక్షలు 39 మందికి వీల్‌చైర్లు, వాకర్లు, ఏఎఫ్ఓలు అందించనున్న ఎన్జీవో

**రాజేంద్రపాలెం పీహెచ్‌సీలో వికలాంగులకు ఉచిత వైద్య శిబిరం**



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 3**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో శుక్రవారం ది ఎబిలిటీ పీపుల్ ఎన్జీవో ఆధ్వర్యంలో వికలాంగుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 45 మంది వివిధ రకాల వైకల్యాలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం 39 మందికి వీల్‌చైర్లు, వాకర్లు, ఏఎఫ్ఓలు (యాంకిల్ ఫుట్ ఆర్థోసిస్) అవసరమని గుర్తించారు.
వారికి అవసరమైన ఉపకరణాలను 15 రోజుల్లో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ది ఎబిలిటీ పీపుల్ ఎన్జీవో విశాఖపట్నం ఆపరేషన్స్ హెడ్ వి. రాజ్‌కుమార్, పీ అండ్ ఓ నిపుణుడు సుభాషన్ మిశ్రా, ఫిజియోథెరపిస్ట్ సి. హెచ్. సాయి మంజు, రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జగదీష్ నాయక్, సీహెచ్ఓ ప్రశాంత్ కుమార్, పీహెచ్‌సీ సిబ్బంది
పాల్గొన్నారు. వికలాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాలను గుర్తించి త్వరితగతిన అందించేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు.

# నేడు, రేపు గుడ్లవల్లేరులో ఉచిత మెగా వైద్య శిబిరం



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై.03.**
మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పలువురు వైద్యులు ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.




# ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే రైతు బజార్ల లక్ష్యం:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- భారీ వర్షం తర్వాత గుడివాడ రైతు బజార్‌లో ఎమ్మెల్యే రాము ఆకస్మిక తనిఖీ....
- రైతులు, వ్యాపారులు,ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- కూటమి ప్రభుత్వంలో రైతు బజార్ రూపురేఖలు మారాయి...వర్షం వచ్చినా ఇబ్బందులు లేవు:ప్రజలు, రైతులు హర్షం
- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి... నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు:బయట వ్యాపారులకు ఎమ్మెల్యే రాము హెచ్చరిక
- ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.03.**
ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, వినియోగదారుడికి నాణ్యమైన సరుకు అందించడమే రైతు బజార్ల లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గతంలో దుర్భరంగా ఉన్న గుడివాడ రైతు బజార్ ను ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా అభివృద్ధి చేసినట్లు ఆయన వెల్లడించారు.
గత రాత్రి కురిసిన భారీ వర్షం నేపథ్యంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పర్యటించారు. అనంతరం రైతు బజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, రైతులు, సొసైటీల సభ్యులు, వ్యాపారులు, ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
ముందుగా కూరగాయల నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే రాము, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులతో మాట్లాడారు. గతంలో వర్షం వస్తే నీటిలోనే కూరగాయలు ఉంచి విక్రయించే వాళ్లమని, అడుగుభాగంలో ఉన్న సరుకు పాడైపోయి తీవ్రంగా నష్టపోయేవాళ్లమని రైతులు తెలిపారు. రైతు బజార్ అభివృద్ధి చెందడంతో ఎంత వర్షం కురిసినా ఇప్పుడు ఆ ఇబ్బంది లేదని ఎమ్మెల్యేకు వివరించారు.
వివిధ సొసైటీల ద్వారా స్టాల్స్ నిర్వహిస్తున్న వ్యాపారులతో మాట్లాడి రోజువారీ కార్యకలాపాలు తెలుసుకున్నారు. కూరగాయలు కొనుగోలుకు వచ్చిన ప్రజలకు అభివాదం చేస్తూ, రైతు బజార్‌లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. గతంలో వర్షం వస్తే నడిచే పరిస్థితి కూడా ఉండేది కాదని, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడేవారని ప్రజలు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రైతు బజార్‌ను అభివృద్ధి చేయడంతో గత రాత్రి భారీ వర్షం కురిసినా ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్లుచేసుకుంటున్నామనిహర్షం వ్యక్తం చేశారు. ఎంత వర్షం వచ్చినా రైతులు, వ్యాపారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు.
రైతు బజార్ ప్రధాన మార్గంలో కొందరు వ్యాపారులు చెత్త వేయడాన్ని గమనించిన ఎమ్మెల్యే రాము వారిని మందలించారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. పొరపాటు జరిగిందని, మరోసారి చెత్త వేయబోమని వ్యాపారులు ఎమ్మెల్యేకు తెలిపారు. గతంతో పోలిస్తే ఎంతో మార్పు సాధించామని, చిన్నపాటి నిర్లక్ష్యంతో మళ్లీ రైతు బజార్‌ను మురికి కూపంగా మార్చవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, తప్పకుండా పరిష్కరిస్తానని వ్యాపారులకు భరోసా ఇచ్చారు. తీరు మార్చుకోకుంటే రైతు బజార్ ప్రధాన మార్గానికి ఇరువైపులా ఉన్న తోపుడుబళ్లను తొలగిస్తామని హెచ్చరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో సమూల మార్పులు తీసుకొచ్చిన వ్యవస్థల్లో గుడివాడ రైతు బజార్ ఒకటన్నారు. గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది నిత్యం రైతు బజార్‌కు వస్తారని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రైతు బజార్ మురికి కూపంలా ఉండేదని తెలిపారు. వర్షం వస్తే రెండు మూడు అడుగుల మేర నీరు నిలిచిపోయి, అందులోనే వెళ్లి కొనుగోలు చేసుకోవాల్సిన దుర్భర పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ ద్వారా రైతు బజార్ పరిసరాలు ఎంతో మెరుగుపడ్డాయని చెప్పారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో భాగంగా రైతు బజార్‌ను అభివృద్ధి చేశామన్నారు. తాము చేస్తున్న కృషిలో స్థానిక వ్యాపారులు కూడా సహకరించాలని కోరారు. రైతు బజార్ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రతి రైతుకు

# ఉపాధ్యాయుడి గైర్హాజరుతో బూదరాళ్ల ఎంపీపీ పాఠశాలకు తాళం

## 40 మంది విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆందోళన



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 3**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్ల గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో విద్యార్థుల చదువులు పూర్తిగా దెబ్బతింటున్నాయని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం, పాఠశాల ప్రారంభమైన నాటి నుంచి ఉపాధ్యాయుడు గణేష్ విధులకు హాజరు కాలేదని, ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించగా తాత్కాలికంగా మరో ఉపాధ్యాయుడిని నియమిస్తామని హామీ ఇచ్చినట్లు తల్లిదండ్రులు తెలిపారు. అయితే వారం రోజులు గడిచినా ప్రత్యామ్నాయ ఉపాధ్యాయుడిని నియమించకపోవడంతో విద్యార్థులు బోధనకు నోచుకోవడం లేదని వారు వాపోయారు. ప్రస్తుతం విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం చేసి తిరిగి ఇంటికి వస్తున్నారని, బోధన పూర్తిగా నిలిచిపోయిందని తెలిపారు.
దీంతోసుమారు 40మంది విద్యార్థుల విద్యాభవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ పరిస్థితికి నిరసనగా శుక్రవారం తల్లిదండ్రులు పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపారు. కొత్త ఉపాధ్యాయుడిని నియమించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తామని ప్రకటిస్తున్నప్పటికీ, బూదరాళ్ల పాఠశాల పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. అలాగే ఇటీవల రాజేంద్రపాలెంలో డమ్మీ టీచర్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇటువంటి ఘటనలు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని అభిప్రాయపడ్డారు.
ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బూదరాళ్ల ఎంపీపీ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించడంతో పాటు, ఉపాధ్యాయుల గైర్హాజరు, డమ్మీ టీచర్ల వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు సుమర్ల సూరిబాబు, గ్రామస్థులు కూణిశెట్టి చంద్రరావు తదితరులు డిమాండ్ చేశారు.

# కొయ్యూరులో 1/70 చట్టం అమలు కోసం గిరిజనుల వినతి

## ఆడాకుల, ఆర్.కొత్తూరు, బాలారం పంచాయితీల్లో పట్టాల జారీపై ఆందోళన



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూలై 3**
అల్లూరి జిల్లా కొయ్యూరు, మండలం లో షెడ్యూల్డ్ ఏరియాల్లో గిరిజనుల భూములను కాపాడేందుకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ, ఆదివాసీ జేఏసీ నాయకులు ఈరోజు కొయ్యూరు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా ఆడాకుల, ఆర్. కొత్తూరు, బాలారం పంచాయితీల్లో ఉన్న గిరిజనేతరులకు అధికారులు పట్టాలు మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిని తాము తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని గిరిజనులు పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో గిరిజనేతరులకు భూములు బదలాయించకుండా నిరోధించే 1/70 చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేయాలని వారు కోరారు. గిరిజన ప్రాంతాల్లో భూ ఆక్రమణలను అడ్డుకోవాలని, గిరిజనుల జీవనోపాధికి వారి హక్కులకు భంగం కలగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి భూములు ఆక్రమించుకున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, అన్యాక్రాంతమైన భూములను తిరిగి గిరిజనులకే దక్కేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు గిరిజనేతరులకు పట్టాలు మంజూరు చేసే ప్రయత్నం చేస్తే మాత్రం తాము చూస్తూ ఊరుకోమని, అటువంటి పక్షంలో ర్యాలీలు, ధర్నాలకు కూడా దిగుతామని గిరిజనులు స్పష్టం చేశారు. గిరిజన చట్టాలు, హక్కులకు భంగం కలిగించే ఏ చర్యను ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. గిరిజన ప్రాంతాల్లోని భూ సమస్యల పరిష్కారం పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, చట్టబద్ధమైన హక్కులను గౌరవించాలనిఈ సందర్భంగా వారు విన్నవించారు.
ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, కొయ్యూరు మండల జేఏసీ అధ్యక్షుడు సురబోయిన అశోక్ లాల్,ఉపాధ్యక్షుడు కొర్రా తిరుపతి, కార్యదర్శి సంపరి శివకుమార్, సభ్యులు పాటి చంద్రశేఖర్,సునీల్ ప్రసాద్, కొర్రు బాబూరావు, పుల్లయ్య, సంకురమ్మ, మాకాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నూతన దరఖాస్తుల కార్యక్రమం

## - జనసైనికులు తో భారీ కార్లు ర్యాలీ







**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా**

జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీల దరఖాస్తుల కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం నుంచి భారీగా తరలిన జనసైనికులు కార్లతో భారీ ర్యాలీ పోలవరంలో పెత్తందారీ రాజకీయాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీల దరఖాస్తుల కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం నుంచి జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు, యువత, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

బుర్రింకలపాడు క్యాంపు కార్యాలయం, జంగారెడ్డిగూడెం వై-జంక్షన్ నుంచి ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయం వరకు వందలాది కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరిన జనసైనికులు జనసేన జెండాలను రెపరెపలాడిస్తూ, పార్టీ నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. ర్యాలీ మొత్తం పార్టీ కార్యకర్తల ఐక్యత, క్రమశిక్షణ, సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది.

ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జనసేన పార్టీ వ్యక్తుల ఆధారంగా కాకుండా సిద్ధాంతాలు, సేవా తత్వం, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగే రాజకీయ శక్తి అని అన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, సమర్థవంతమైన నాయకత్వాన్ని గుర్తించడం, ప్రజలకు మరింత చేరువయ్యే సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభించే విధంగా జనసేన సంస్థాగత వ్యవస్థ రూపొందుతోందని, కష్టపడే కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అలాగే, "నేటితో పోలవరం నియోజకవర్గంలో పెత్తందారీ రాజకీయాలకు చెక్ పడుతోంది. ఒకరిద్దరి ఆధిపత్యానికి, కుటుంబ రాజకీయాలకు, బెదిరింపుల రాజకీయాలకు ఇక ప్రజలు ముగింపు పలుకుతున్నారు. కార్యకర్తే నాయకుడు అనే భావనతో జనసేన పార్టీ ముందుకు సాగుతోంది.

ప్రజలే మా బలం... కార్యకర్తలే మా ఆస్తి... ప్రజాస్వామ్య విలువలే మా సిద్ధాంతం. ప్రతి గ్రామంలో ప్రజలతో కలిసి పనిచేస్తూ పారదర్శక రాజకీయాలకు జనసేన నాంది పలుకుతోంది. రానున్న రోజుల్లో పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ మరింత బలంగా నిలిచి ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేస్తుంది" అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముందంజలో ఉందని, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులకు వేగం పెంచుతూ, ప్రతి గ్రామానికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, నియోజకవర్గ , మండల, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వీర మహిళలు, యువజన నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేదలకు కంటి వెలుగు ప్రసాదించిన ఎల్వీ ప్రసాద్ హాస్పటల్

## 5నెలల్లో 548మందికి ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై.03.**


మండలంలోనే గాక ఇతర ప్రాంతాలకు చెందిన కంటి శస్త్ర చికిత్స చేయించుకోలేనటువంటి పేదలకు గుడ్లవల్లేరు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ జాస్తి సుబ్బారావు, పోలవరపు సత్యనారాయణ మెమోరియల్ ఐ సెంటర్ వారు ఆ శస్త్ర చికిత్సలను ఉచితంగా నిర్వహించి కంటి వెలుగును ప్రసాదించారు.

కంటి పరీక్షలు చేసిన అనంతరం 548మందికి 5నెలల్లో ఈ చూపు ప్రసాదించారు.

# శ్రీ వేంకటేశ్వరుని భక్తకోటికి విస్తృత ఏర్పాట్లు.







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై.03.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిసేకాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో మండు వేసవిలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకుమంచినీటితోపాటుఅన్నసమారాధన ఏర్పాట్లనుబాపిరెడ్డి,భాస్కరమ్మదంపతులుపర్యవేక్షిస్తున్నారు.

# రాబోయే రోజుల్లో దొనకొండ దశ, దిశ మారుతుంది.

## జిల్లా కలెక్టర్. పి.రాజబాబు





**దొనకొండ జులై 3 జన సముద్రం :**

దర్శి నియోజక వర్గం, దొనకొండ మండల పరిధిలోని దొనకొండ ఇండస్ట్రియల్ పార్కులో బీడీఎల్ ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలాన్ని శుక్రవారం డీఆర్డీవో బృందం, జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజాబాబు తో కలసి సందర్శించడం జరిగింది. పరిశీలన సందర్భంగా డీఆర్డీవో బృందానికి జిల్లా అధికార యంత్రాంగం ప్రాజెక్టు స్థలానికి సంబంధించిన వివరాలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, భవిష్యత్తు విస్తరణ అవకాశాలు తదితర అంశాలను వివరించింది.

అనంతరం దొనకొండ ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, బృందం సభ్యులతో సమావేశమై సదరు ప్రాజెక్టు పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు ప్రాజెక్టు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మీడియాతో మాట్లాడుతూ, ప్రకాశం జిల్లా దొనకొండ ఇండస్ట్రియల్ పార్కులో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ డీఆర్డీవో ప్రతినిధుల బృందం నేడు ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించినట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, దొనకొండ ఇండస్ట్రియల్ పార్కులో బీడీఎల్ ప్రతిపాదిత ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భూమి, రవాణా అనుసంధానం, నీరు, విద్యుత్ తదితర అంశాలపై డీఆర్డీవో బృందం సమగ్రంగా పరిశీలన నిర్వహించిందన్నారు.

ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన అన్ని విధాల సహకారాన్ని జిల్లా యంత్రాంగం అందిస్తుందని, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో అవసరమైన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే దొనకొండ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపు లభించడంతో పాటు ప్రత్యక్షంగా సుమారు 500 మందికి శాశ్వత ఉద్యోగాలు, పరోక్షంగా 2,000 మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో దర్శి నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి డా గొట్టిపాటి లక్ష్మి, అద్దంకి ఆర్డీఓ శ్రీమతి విజయ జ్యోతి, ఎపిఐఐసి జిఎం శ్రీ మదన్ మోహన్ రావు, పరిశ్రమల శాఖ జిఎం శ్రీ శ్రీనివాస రావు, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి శ్రీ గౌస్ బాషా, పారిశ్రామిక శాఖ ప్రతినిధులు, ఏపీఐఐసీ అధికారులు, రెవెన్యూ విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram